RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశమ్

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 22 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి గురువారం 26-02-2026 పేజీలు :8 వెల : రూ.1-00

## ఇజ్రాయిల్ పర్యటనకు బయలుదేరిన ప్రధాని

### రెండ్రోజుల పాటు పర్యటించనున్న మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఉదయం ఇజ్రాయెల్‌కు బయల్దేరి వెళ్లారు. ఎయిర్‌పోర్ట్‌లో మోదీకి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఆయన సతీమణి సారా స్వాగతం పలుకనున్నారు. ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికేందుకు యావత్ ఇజ్రాయెల్ సన్నద్ధమైంది. ప్రధాని మోదీ రాకను ప్రకటిస్తూ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు.. మోదీని తన స్నేహితుడిగా అభివర్ణించారు. ఈ రెండు రోజుల్లో ప్రధాని మోదీ అనేక ముఖ్యమైన రక్షణ, వ్యూహాత్మక అంశాలపై చర్చిస్తారు. తన పర్యటనలో మొదటి రోజు(బుధవారం) మోదీ.. నెతన్యాహుతో ప్రైవేట్ విందులో పాల్గొంటారు. అనంతరం ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇరుదేశాల స్పెషల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌నకు మోదీ పర్యటన ముందడుగుగా నిలుస్తుందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

# వెలుగొండ ఫీడర్ కెనాల్ పనులకు

## సీఎం చంద్రబాబు శంకుస్థాపన



**మార్కాపురం (ప్రకాశం) ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్) :** వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించి రూ.456 కోట్లతో నిర్మించనున్న ఫీడర్ కెనాల్ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. వెలిగొండ ప్రాజెక్టులో ఫీడర్ కాలువ లైనింగ్ పనుల శంకుస్థాపన అనంతరం మార్కాపురం ప్రజా వేదిక సభకు సిఎం చంద్రబాబు హాజరయ్యారు. జిల్లా ఏర్పాటు అయ్యాక తొలిసారి మార్కాపురం జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి వచ్చారు. హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి మంత్రి గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, మంత్రి నిమ్మల రామానాయుడు తదితర జిల్లా ప్రజాప్రతినిధులు కలిసి ఘన స్వాగతం పలికారు. వేదిక నుంచి మార్కాపురం జిల్లా ప్రజలకు ముఖ్యమంత్రి అభివాదం చేశారు. కొత్త జిల్లాను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు హర్షాతిరేకాలతో మార్కాపురం జిల్లా ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం 1-32 గంటలకు హెలికాప్టర్ లో దోర్నాల మండలం, గంటవానిపల్లికి చేరుకోగానే రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పి తరువాయి 2లో..

## రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

### - మంత్రి లోకేశ్



**అమరావతి, ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్) :** కంపెనీల అవసరాలకు తగినట్లు చదువుకున్న యువతలో నైపుణ్యాలు పెంచి ఉద్యోగావకాశాల కల్పనకు చర్యలు చేపట్టినట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణపై శాసనసభలో ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, యార్లగడ్డ వెంకట్రావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ మేరకు రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. క్లస్టర్ ఆధారంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని.. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో 22 క్లస్టర్లు ఏర్పాటుచేశామని వివరించారు. తయారీ, సేవా రంగాలను గుర్తించి.. అందుకు ఉత్పత్తులు, ఉపకరణాలు, విడి భాగాలు ఒకేచోట తయారయ్యేలా ప్రణాళికలు రూపొందించామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఉద్యోగాల కల్పనకు సంబంధిత మంత్రులతో ఉప సంఘం ఏర్పాటుచేశామని.. సెక్టార్ల వారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గుర్తించి ఆ రంగంలో నైపుణ్యాభివృద్ధి కోసం చర్యలు చేపట్టామన్నారు. తరువాయి 2లో..

## వేంపల్లె నందీశ్వరాలయంలో ప్రతిష్ఠ

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైఎస్ జగన్



**పులివెందుల, ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్) :** వైసిపి అధినేత వైఎస్ జగన్ రెండో రోజు పులివెందులలో పర్యటించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం 10.30 గంటలకు వేంపల్లి మండలం నందిపల్లి నందీశ్వర ఆలయాన్ని వైఎస్ జగన్ సందర్శించారు. నందీశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమంలో జగన్ పాల్గొన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆలయానికి రూ. 1.8 కోట్లు మంజూరు చేశారు. మొత్తం ఆరు కోట్ల రూపాయలతో దేవాలయ నిర్మాణం జరిగింది. ఈ కార్య తరువాయి 2లో..

## భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయం..




**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్) :** భారతీయ రైల్వేలో పార్సిల్ యాప్‌తో సరికొత్త అధ్యాయానికి దక్షిణ మధ్య రైల్వే శ్రీకారం చుట్టింది. రైల్వే వినియోగదారులకు సరికొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చింది. 'రైల్ పార్సిల్ యాప్' పేరుతో లాజిస్టిక్ సర్వీస్‌ను దక్షిణ మధ్య రైల్వే ప్రారంభించింది. దక్షిణ మధ్య రైల్వే - హైదరాబాద్ రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో రైల్ పార్సిల్ యాప్‌ని డెవలప్ చేసింది. సికింద్రాబాద్ రైల్వేలో దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ రైల్ పార్సిల్ యాప్‌ని లాంచ్ చేశారు.

**మొదటగా 7 నగరాల్లో..**

ఇంటి వద్దనే పార్సిల్ బుకింగ్, డెలివరీ సర్వీసులను అందించే లక్ష్యంతో 'రైల్ పార్సిల్ యాప్'ను దక్షిణ మధ్య రైల్వే అందుబాటులోకి తీసుకువచ్చింది. భారతీయ రైల్వేలో తొలిసారిగా ఈ పైలట్ ప్రాజెక్టును హైదరాబాద్ డివిజన్‌లో అమలు తరువాయి 2లో..


## శ్రీకాకుళంలో డయేరియా..

### మున్సిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు

వార్త.. 2 లో

## పాఠ్యాంశం తొలగిస్తాం..

# సుప్రీం సీరియస్‌పై కేంద్రం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 :** ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయ వవస్థలో అవినీతి' అంశాన్ని ప్రవేశ పెట్టడంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. పాఠ్యాంశంలోని భాగాలను తొలగించేందుకు నిర్ణయించింది. పాఠ్యాంశంలో ఆవిధంగా వచ్చి ఉండాల్సింది కాదని, దీనికి బదులు స్ఫూర్తిదాయకమైన విషయాలను రాసి ఉండాల్సిందని కేంద్రం అభిప్రాయపడినట్టు ఉన్నత స్థాయి వర్గాలు తెలిపాయి. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాశంలో న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు బుధవారంనాడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం న్యాయవాదులు, న్యాయమూర్తులందరినీ కలవరానికి గురి చేసిందని, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. 'కొన్ని రోజులు ఆగండి. దీనిపై నేను సుమోటోగా విచారణ చేపడతాను' అని తెలిపారు. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి 8వ తరగతి విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ బోధి తరువాయి 2లో..

## సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తాం

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి, ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్) :** ఏపీ శాసనమండలిలో 'ఆడబిడ్డ నిధి' పథకం అమలుపై వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నలు లేవనెత్తారు. 'ఆడబిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారు.. ఇచ్చే ఉద్దేశం ఉందా' అని ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు ప్రశ్నించారు. జూన్ 2024 నుంచే పథకాన్ని అమలు చేస్తామని ఎన్నికల సమయంలో బాండ్లు ఇచ్చారని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి గుర్తుచేశారు. సభ్యుల ప్రశ్నలకు ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. ఆడబిడ్డ నిధి పథకం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రకాల పింఛన్ల మొత్తాన్ని పెంచిందని మంత్రి వివరించారు. వృద్ధాప్య పింఛన్లను 3 వేల నుంచి 4 వేల రూపాయలకు పెంచామని, ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల రూపంలో ఖర్చు చేస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి సమాధానం ఇస్తున్న సమయంలో సభలో వైసీపీ ఎమ్మెల్సీలు ఆందోళన చేశారు. ఆడబిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారో సూటిగా చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే మంత్రి పార్థసారథి మాట్లాడుతూ..

గత ప్రభుత్వంలో పలు స్కీమ్‌లలో జరిగిన లోపాలను మంత్రి శ్రీనివాస్ చెబుతున్నారని తెలిపారు. చివరకు.. అధికార, విపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే ఆ ప్రశ్నకు సమాధానం వచ్చినట్లుగా ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ప్రకటించారు.

## యూత్ కాంగ్రెస్ నేతల అరెస్ట్ సిగ్గుచేటు

### కేంద్రం చర్యను తప్పుపట్టిన ప్రియాంక



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 :** ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ యువ నేతలు భారత్- అమెరికా ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ చొక్కాలు విప్పి నిరసన తెలిపారు. సమ్మిట్‌లో నిరసన చేసిన కాంగ్రెస్ నేతల్ని పోలీసులు అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ నేత, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టు సిగ్గుచేటని ఆమె ధ్వజమెతారు. 'సత్యం కోసం, శాంతియుత, అహింసాయుత ప్రతిఘటన మనం గర్వించదగిన వారసత్వం. ఇది మహాత్మాగాంధీ, లక్షలాది మంది భారతీయుల పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చింది. ప్రపంచ ఒత్తిడికి తలొగ్గి భారతదేశ ప్రయోజనాలతో రాజీపడిన ప్రధానికి, ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వరం పెంచడం 1.4 బిలియన్ల భారతీయుల ప్రయోజనాలకు మంచిది. ప్రజల గొంతును పెంచినందుకు యూత్ కాంగ్రెస్ సభ్యులపై తీసు తరువాయి 2లో..

మొదటిపేజీ తరువాయి...

# వెలుగొండ ఫీడర్ కెనాల్ పనులకు

## సీఎం చంద్రబాబు శంకుస్థాపన

వి.హర్షవర్ధన్ రాజు, ప్రకాశం జిల్లా జాయింట్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశి, యర్రగొండపాలెం, దర్శి నియోజక వర్గ టిడిపి ఇంఛార్జి లు ఎరిక్షన్ బాబు, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు, తదితరులు కలిసి ఘన స్వాగతం పలికారు.

# వేంపల్లె నందీశ్వరాలయంలో ప్రతిష్ట

క్రమం తర్వాత.. వైఎస్ జగన్ మధ్యాహ్నం నుంచి క్యాంపు కార్యాలయంలో ప్రజదర్బార్ నిర్వహించనున్నారు. అయితే దీనికి ముందుగా పులివెందుల నివాసం నుంచి బయలుదేరిన వైఎస్ జగన్? వైఎస్ రాజారెడ్డి సోదరిని పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు.

# రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

సాంకేతికత పెరిగిన సమయంలో బైక్, కార్ మెకానిక్‌లు కూడా కొత్త టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలన్నారు. నియోజకవర్గాలవారీగా ఇప్పటివరకూ 1500కు పైగా జాబ్ మేళాలు నిర్వహించి.. 1,08,747 మందికి ఉద్యోగాలిచ్చామని మంత్రి వివరిం చారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ ద్వారా 74వేల మందికి, కుల వృత్తుల్లో ఆధునికీకరణ కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ కార్యక్రమం ద్వారా 1,09,000 మందికి శిక్షణ ఇచ్చామన్నారు.

# భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయం..

బెంగళూరు, చెన్నైలలో ఈ సర్వీసులని అందుబాటులోకి తెచ్చింది. దక్షిణ మధ్య రైల్వే.. ఇతర మూడు లాజిస్టిక్ పార్టన్స్‌తో కలిసి డోర్ టు, మిడిల్, మెయిన్ డెలివరీ సర్వీసులకి శ్రీకారం చుట్టింది.

**మీ ఇంటి వద్ద నుంచే ఈ యాప్ సేవలు..**

ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ మాట్లాడారు. ప్రజలు నేరుగా మీ ఇంటి వద్ద నుంచే 'రైల్ పార్సిల్ యాప్' సేవలని వినియోగించు కోవచ్చని సూచించారు. ఈ యాప్‌తో అతి సులువుగా, వేగంగా పార్సిల్స్ సేవలని అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. దీంతో పాటు దక్షిణ మధ్య రైల్వేలో ఫ్రైట్ లాజిస్టిక్స్ మార్కెట్‌పై అధ్యయనం చేయడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ - బెంగళూరుతో అవగాహన ఒప్పందం చేసుకుందని వివరించారు.

**వన్‌స్టాప్ వేదికగా ఈ యాప్ ..**

రైల్ పార్సిల్ యాప్.. ఫస్ట్ మైల్ (పికప్), మిడ్ మైల్ (రైల్వే ద్వారా రవాణా), లాస్ట్ మైల్ (డెలివరీ) సేవలను సమగ్ర డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా అనుసంధానించేలా ఈ యాప్ సేవలు ఉంటాయని తెలిపారు.

ఇది పార్సిల్ సేవలను సులభతరం చేస్తుందని తెలిపారు. విని యోగదారులు ఇంటి నుంచి పార్సిల్ సరుకులను బుకింగ్ చేయడానికి, ట్రాక్ చేయడానికి వన్‌స్టాప్ వేదికగా ఈ యాప్ ఉపయోగపడుతుందని వెల్లడించారు. పరిశ్రమ, వినియోగదారులు, వ్యాపారాలు, లాజిస్టిక్స్ భాగస్వాములను లాజిస్టిక్స్ భాగస్వాములను ఒకే డిజిటల్ పర్యావరణ వ్యవస్థ కిందకు తీసుకురావడానికి ఈ యాప్‌ని రూపొందిం చామని దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ పేర్కొన్నారు.

# శ్రీకాకుళంలో డయేరియా..

**అమరావతి, ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్)** శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్‌పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. నగరంలో డయేరియా ప్రబలడంతో ఒకరు మృతి చెందగా.. 76 మంది ఆస్పత్రి పాలయ్యారు. విధుల్లో కమిషనర్ కూర్మారావు నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాకుళం నగరంలోని పలు ప్రాంతాల్లో డయేరియా ప్రబలింది. దమ్మలవీధి, గోల్కొండ రేవు, కాకివీధి, మంగువారితోట తదితర ప్రాంతాలకు చెందినవారు అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చేరారు.

మరోవైపు ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో ఇంటింటా సర్వే నిర్వహిం చింది. వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి స్వల్ప లక్షణాలతో బాధపడుతున్న వారికి చికిత్స అందిస్తోంది. నగరపాలక సంస్థ సిబ్బంది ట్యాంకర్లతో మంచినీటి సరఫరా చేస్తున్నారు.

## పాఠ్యాంశం తొలగిస్తాం..

# సుప్రీం సీరియస్‌పై కేంద్రం

కాదని, దీనికి బదులు స్ఫూర్తిదాయకమైన విషయాలను రాసి ఉండాల్సిందని కేంద్రం అభిప్రాయపడినట్టు ఉన్నత స్థాయి వర్గాలు తెలిపాయి. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాశంలో న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు బుధవారంనాడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం న్యాయవాదులు, న్యాయమూర్తులందరినీ కలవరానికి గురి చేసిందని, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. 'కొన్ని రోజులు ఆగండి. దీనిపై నేను సుమోటోగా విచారణ చేపడతాను' అని తెలిపారు. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి 8వ తరగతి విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా రాజకీయ నేతలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతుంటే ప్రభుత్వాలు ఎందుకు దాచిపెడుతున్నాయని ప్రశ్నించారు. ఎంపిక చేసి మరీ న్యాయ వ్యవస్థనే నిలదీస్తున్నట్టు కనిపిస్తోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యాంశంలో..

ఎన్‌సీఈఆర్‌టీ ఇటీవల న్యాయవ్యవస్థ అనే అధ్యాయాన్ని విస్తరించింది. న్యాయవ్యవస్థలో ఉన్న అవినీతి అంశాన్ని తొలిసారిగా ప్రవేశ పెట్టింది. విద్యార్థులు కేవలం సిద్ధాంత పరమైన అవగాహనకే పరిమితం కారాదని, వ్యవస్థలోని సవాళ్లు, లోపాలు, వాస్తవ పరిస్థితుల గురించి కూడా తెలుసుకోవాలనే లక్ష్యంతో ఈ మార్పులు చేసినట్టు చెబుతోంది.

లక్షలాది కేసులు, విచారణలో జరుగుతున్న జాప్యం వంటి అంశాలను పాఠ్యాంశంలో ప్రస్తావించింది. అయితే పాఠ్యాంశంలో తాజా మార్పుల వల్ల చిన్నారులలో న్యాయవ్యవస్థపై ప్రతికూల భావన పెరగవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# యూత్ కాంగ్రెస్ నేతల అరెస్ట్ సిగ్గుచేటు

## కేంద్రం చర్యను తప్పుపట్టిన ప్రియాంక

కున్న చర్య తీవ్రంగా ఖండించదగినది. సిగ్గుచేటైన విషయం. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ యొక్క నిర్భయ సైనికులకు దృఢంగా అండగా నిలుస్తుంది ' అని ఆమె బుధవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పేర్కొన్నారు. చేశారు. అని ప్రియాంక ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ‡ూగా, ఏఐ సదస్సులో షర్ట్ విప్పి నిరసన తెలిపిన ఘటనకు కీలక సూత్రధారిగా భావించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదరు భాను చిబ్‌ను మంగళవారం అరెస్టు చేశారు. ఉదరు భానుతోపాటు మరో ఆరుగురు కాంగ్రెస్ కార్యకర్తల్ని అరెస్టు చేసి.. వారిపై అల్లర్లకు పాల్పడినట్లు పోలీసులు అభియోగాలు మోపారు.

# రూ.3.65 కోట్ల అయినాడ - రేవిడి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన గంటా



**పద్మనాభం ఫిబ్రవరి 25 నేటి మనదేశమ్** : రూ.3.65 కోట్లతో 11 కిలోమీటర్ల పొడవున అభివృద్ధి చేయనున్న అయినాడ - రేవిడి రోడ్డు పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయినాడ - రేవిడి రోడ్డు వల్ల అయినాడ, బొత్స పేట, దీ= తాళ్లవలస, కోరాడ, మజ్జిపేట, వెంకటాపురం, రేవిడి తదితర ప్రాంత ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెల్లువలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న అనంత పద్మనాభ స్వామి ఆలయం ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని.. నీళ్ల కుండీలు - రెడ్డిపల్లి రోడ్డు పనులను పూర్తి చేశామని తెలియజేశారు. పాండ్రంగి బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిపాదించామన్నారు.

రేవిడి పబ్లిక్ హెల్త్ యూనిట్ ప్రారంభం


రేవిడిలో రూ. 50 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ను గంటా ప్రారంభించారు. దీని వల్ల రేవిడి పరిసర ప్రాంత ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాలకు పెద్దపేట వేస్తోందన్నారు.

కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి.జగదీశ్వర రావు, ఇంజనీర్లు జగదీష్, నాయుడు ఎస్. ఈశ్వరి, డాక్టర్ లీలా ప్రసాద్, విజయ్, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కురుమిన లీలావతి, ఆవాల గంగరాజు, మొకర అప్పలనాయుడు, కాళ్ల సత్యనారాయణ, రామరాజు, మజ్జి నందీష్, పొట్నూరు రాము, వాళ్ల నందిని, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## రామావతారంలో

## హనుమంత వాహన సేవలో నారసింహుడు



**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్) :** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు బుధవారం ఉదయం శ్రీరామ అలంకారంలో హనుమంత వాహన సేవపై యాదగిరి శ్రీలక్ష్మి నరసింహాస్వామి వారు ఆలయ తిరు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. నయన మనోహరంగా స్వామివారు అలంకార సేవపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని ఈ సందర్భంగా అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద మంత్రలు, వేదపారాయణలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు సేవ పై ఊరేగారు. రాత్రి స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. దీనికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్తర మాడవీధుల్లో ప్రత్యేకమైన కల్యాణ వేదికను సిద్ధం చేశారు. వీవీఐపీ, వీఐపీ, ఇతర భక్తులు స్వామి వారి కల్యాణాన్ని వీక్షించే విధంగా ప్రత్యేకమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. కొండపైన పలు ప్రాంతాల్లో ఎల్ ఈ డీ స్క్రీన్లను ఉంచారు. ఈ సేవలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ భవానీ శంకర్, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, ఆలయ అధికారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# హెరిటేజ్‌కు విఎస్‌ఆర్ ఏవియేషన్‌కు ఏం సంబంధం

**జగన్ చేసే ఆరోపణలకు సమాధానం చెప్పాలా**

**బొత్స దృష్టిలో గజదొంగ అంటే జగనా**

**మీడియా చాట్‌లో లోకేశ్**

**అమరావతి, ఫిబ్రవరి 25 :** బాబాయ్‌ని చంపి కత్తి తమ చేతిలో పెట్టినట్లే.. వీఎస్ఆర్ ఏవియేషన్ విషయంలో వైకాపా ఆరోపణలు ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. మీడియా ప్రతినిధులతో మంత్రి లోకేశ్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. హెరిటేజ్‌కు.. వీఎస్ఆర్ ఏవియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదు. హెరిటేజ్ ఫిన్ లీస్ అనేది 1996లో స్థాపించిన సంస్థ. అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద వీఎస్ఆర్ ఏవియేషన్ ఫైనాన్స్ తీసుకుంది. ఆరోజు మేము అధికారంలోకి వస్తామని, మా ఎంపీ ఏవియేషన్ మంత్రి అవుతారని కలగన్నామా? అజిత్ పవార్ వీఎస్ఆర్ ఫ్లైట్ ఎక్కుతారని.. అది ప్రమాదానికి గురవుతుందని ఊహించామా?. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకు నేను ఎందుకు సమాధానం చెప్పాలి? క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్న ప్రతి ప్రశ్నకు దీటైన సమాధానం చెబుతాం. వీఎస్ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై పూర్తి వివరాలు అందిస్తా అని లోకేశ్ అన్నారు. చిల్లర దొంగలను పట్టుకుని గజదొంగలను వదిలేస్తున్నారన్న బొత్స వ్యాఖ్యలపై కూడా లోకేశ్ స్పందించారు. జగన్ గజ దొంగ అని బొత్స చెబుతున్నారా.. జగన్‌ను పట్టుకోవాలని చెబుతున్నారా..? అని ప్రశ్నించారు.

జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకి తానెందుకు సమాధానం చెప్పాలి..? అని నిలదీశారు. క్లారిటీ ఇవ్వాల్సిన అవసరమున్న ప్రతి ప్రశ్నకు ధీటైన సమాధానం తాము చెబుతామని పేర్కొన్నారు.

జగన్‌ను పట్టుకోమని ఆయన చెబుతున్నారా? అని నిలదీశారు. సిట్ అధికారుల విచారణలో తేలిందంతా అదే కదా అని ప్రస్తావించారు. వైసీపీ హయాంలో తమపై ఆరుకు పైగా కేసులు పెట్టారని.. ఫైబర్‌నెట్, స్కిల్, ఇన్నర్ రింగ్ రోడ్డు, లిక్కర్, ఇసుక, అసైన్‌మెంట్ భూములపై కేసులు పెట్టారని తెలిపారు.

చార్జిషీట్ దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం పొందాలని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ

**- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి - పసిపాప కుటుంబానికి కెటిఆర్ పరామర్శ**

**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి25 :** నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవల కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన గొడవలో రెండు నెలల చిన్నారి మృతిచెందిన ఘటనలో దోషులు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం కెటిఆర్ పరామర్శించారు. తమకు న్యాయం చేయాలని చిన్నారి కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. బాధిత కుటుంబం ఆందోళన చేస్తున్న శిబిరం వద్దకి వెళ్లి వారితో మాట్లాడి ధైర్యం చెప్పారాయన. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఘోరాతి ఘోరమైన మానవత్వానికి మచ్చ తెచ్చే విధంగా చిన్నారిని హత్యచేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల పసిగుడ్డు ప్రాణాలు తీసిన హంతకులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మల్లన్న జాతరలో చిన్నారి తల్లి దర్శనం అడిగినందుకు ఆ పాపను పొట్టనె ఎట్టుకున్నారని మండిపడ్డారు. దేవుడు దర్శనం అడిగిన పాపానికి.. దాడి చేసి మానవత్వానికే మచ్చ తెచ్చారని ఆగ్రహించారు. ఈ దారుణానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష పడాల్సిందేనని హెచ్చరించారు. పసిగుడ్డు ముఖం చూసి తండ్రిని వదలిపెట్టమని ప్రాధేయపడ్డ.. వదలకుండా కాలితో ఆ పాపను తన్నితే చనిపోయింది. యూనిఫామ్‌కి విలువ లేకుండా హంతకులను కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారు. రెండు నెలల పసిగుడ్డుకు కులం తెలుసా..?, మనుషులను చిన్నచూపు చూసి దర్శనానికి రానివ్వకుండా చేయడం ఘోరం. హంతకులు ఎవరైనా.. ఏ పార్టీవారైనా కచ్చితంగా శిక్షించాల్సిందే. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిది మందిని అరెస్టు చేయాల్సిందే. శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై స్పందించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లిం చాల్సిందే. పొత్తిళ్లలోని పసిగుడ్డును హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాల్సిందే.


Truhome FINANCE

**ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**( ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ )**

**డిమాండ్ నోటీస్**

**రిజిస్టర్డ్ ఆఫీస్ :** శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోరు నెం.5, పాత నెం.11, 2వ లేను, సెనటోఫ రోడ్డు, అల్వార్‌పేట, తేనంపేట చెన్నై-600018.
**ప్రధాన కార్యాలయము:** లెవెల్-3, వాకర్ట్ టవర్స్, ఈస్ట్‌వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400 051, **వెబ్‌సైట్ :** www.truhomefinance.in

ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) నుండి పొందిన రుణ సౌకర్యాల అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో ఈ క్రింది రుణగ్రహీతలు విఫలం అయ్యారని మరియు పేర్కొన్న రుణ ఖాతాలను నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఏ)గా వర్గీకరించారని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం)లోని సెక్షన్13(2) కింద వారికి డిమాండ్ నోటీసు జారీ చేయబడింది, వారు పేర్కొన్న చివరి చిరునామాకు పంపడమైనది, డిమాండ్ నోటీసుతో పాటు, వారికి ఈ పబ్లిక్ నోటీసు ద్వారా కూడా తెలియజేయుచున్నాము. రుణగ్రహీతలు, సెక్యూరిటీలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసుల వివరాలు మరియు అక్కడ క్లెయిమ్ చేయబడిన మొత్తం కింద ఇవ్వబడ్డాయి.

| రుణ గ్రహీత/సహ-రుణగ్రహీత పేరు & చిరునామా | సెక్యూర్డ్ ఆస్తుల యొక్క చిరునామా | డిమాండ్ నోటీస్ తేది & బాకీ ఉన్న సొమ్ము రూ. |
|---|---|---|
| శ్రీ మద్దిల పాపారావు, తండ్రి: దేవయ్య<br>శ్రీమతి మద్దిల నీలవేణి, భర్త: శ్రీ మద్దిల పాపారావు<br>ఇ నం.: 2-65, పెద్ద శ్రీరాంపురం, కంచిలి, కట్టివరం, పెద్దశ్రీరాంపురం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 532290<br>రుణ మొత్తం: రూ. 4,56,609/-<br>ఎన్‌పిఎ తేదీ: 05-ఏప్రిల్-2025<br>ఖాతా నం.: SILHVIZG0000583 | సర్వే నం. 279/2, పట్టా నం. 1130లో, డోర్ నం.2-65 సమీపంలో, పెద్ద శ్రీరాంపురం పంచాయతి, కంచిలి మండలం, కట్టివరం రెవెన్యూ వార్డు, పెద్ద శ్రీరాంపురం గ్రామం, సోంపేట ఎస్ఆర్‌ఓ పరిధి, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 532292లో ఉన్న స్థలం మొత్తం 61.24 చదరపు గజాలు లేదా 51.44 చదరపు మీటర్లు.సరిహద్దులు:<br>తూర్పు: మదీనా శ్యామలరావు గారి స్థలం, పడమర: మద్దిల లక్ష్మీనారాయణ గారి ఆర్‌సీసీ ఇల్లు<br>ఉత్తరం: జడ్డిజి పాపయ్య గారి స్థలం<br>దక్షిణం: రోడ్డు | డిమాండ్ నోటీసు తేదీ:<br>04-02-2026<br>డిమాండ్ నోటీసు మొత్తం:<br>రూ. 5,17,569/- (ఐదు లక్షల పదిహేడు వేల ఐదు వందల అరవై తొమ్మిది మాత్రమే) 31-01-2026 నాటికి, రుణ ఖాతా నం.<br>SILHVIZG0000583 |
| శ్రీమతి సొల్లా ఉమాదేవి, భర్త: శ్రీ సొల్లా సూర్య నాగేంద్ర కుమార్ రాజు<br>శ్రీ సొల్లా సూర్య నాగేంద్ర కుమార్ రాజు, తండ్రి: లక్ష్మణరావు<br>ఇం. నం.: 2-135/1, ఎన్ఎ పి. లక్ష్మీపురం, పడలవాని లక్ష్మీపురం ఎస్సీ కాలనీ,ఎంపీయుపి పాఠశాల సమీపం, పాయకరావుపేట మండలం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 531126<br>రుణ మొత్తం: రూ. 7,64,448/-<br>ఎన్‌పిఎ తేదీ: 03-ఫిబ్రవరి-2025<br>ఖాతా నం.:SHLHKNDA0000133 | వార్డు నం. 20, లేఅవుట్ నం. 75/డి (తేదీ 7-9-1982), సర్వే నం. 48/2ఎలో, పాయకరావుపేట గ్రామం, తూర్పు గోదావరి జిల్లా, దుర్గానగర్ ప్రాంతంలో ఉన్న ప్లాట్ నం. 47 (పశ్చిమ భాగం), ఇల్లు నం. 20-75/38 సమీపంలో కలదు. సరిహద్దులు:<br>తూర్పు: 60.00 ప్లాట్ నం. 47 - కె. రామయ్యమ్మ & ఎం. అప్పారావు స్థలం భాగాలు<br>దక్షిణం: 25 అడుగుల లేఅవుట్ రోడ్డు<br>పడమర: 60.00 అడుగులు, ప్లాట్ నం. 48<br>ఉత్తరం: 25.00 అడుగులు ప్లాట్ నం. 50<br>ఈ సరిహద్దుల లోపల 166.66 చదరపు గజాలు లేదా 139.99 చదరపు మీటర్లు ఖాళీ స్థలం, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో కలిపి కలదు. | డిమాండ్ నోటీసు తేదీ:<br>07-02-2026<br>డిమాండ్ నోటీసు మొత్తం:<br>రూ. 8,63,346/- (ఎనిమిది లక్షల అరవై మూడు వేల మూడు వందల నలభై ఆరు మాత్రమే)<br>31-01-2026 నాటికి, రుణ ఖాతా నం.SHLHKNDA0000133 |
| శ్రీమతి విజయ కుంద్రాపు, భర్త: శ్రీ వెంకట సాయి శేఖర్ కుంద్రాపు<br>శ్రీ వెంకట సాయి శేఖర్ కుంద్రాపు<br>తండ్రి: అప్పలనాయుడు<br>డి.నెం. 10-4-25, ఫ్లాట్ నం. 305, కిర్లంపూడి ఆర్కేడ్, రామ్ నగర్, ఎన్ఐఐటి కంప్యూటర్స్ ఎదురుగా విశాఖపట్నం, ఎన్ఐఐటి అప్లాండ్స్ ఎదురుగా, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్ - 530003<br>రుణ మొత్తం: రూ. 34,55,612/-<br>ఎన్‌పిఎ తేదీ: 05-నవంబర్-2024<br>ఖాతా నం.: SHLHVIZG0000283 | మొత్తం 5690.55 చదరపు గజాల స్థలంలో భాగంగా, 5340.55 చదరపు గజాల స్థలంలో నుంచి 40 చదరపు గజాలు (33.445 చదరపు మీటర్లు) అవిభాజ్య పేర్కొనని వాటా, దీనితో పాటు ఫ్లాట్ నం. 403, విస్తీర్ణం 1354 చదరపు అడుగులు (బాల్కనీలు, కారిడార్లు మరియు ఇతర సాధారణ ప్రాంతాలలో అనుపాత వాటాతో సహా), డోర్ నం. 10-5-11/48, అసెస్మెంట్ నం. 100002/60258, విద్యుత్ కనెక్షన్‌తో, నాల్గవ అంతస్తులో ఉన్న శారద టవర్స్, ప్లాట్ నం. 8, 9, 10, 11 & 12, టౌన్ సర్వే నం. 78 & 1032/2బి, ఫాకర్ లేఅవుట్, వాల్తేర్ వార్డు, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్‌లో ఉన్నది.<br>స్థల సరిహద్దులు: తూర్పు: 40 అడుగుల వెడల్పు రహదారి, పడమర: కె. అప్పలనాయుడు మరియు ఇతరుల ఇల్లు (డోర్ నం. 10-37-21) మరియు శ్రీమతి పి. సన్యాసమ్మ గారి ఇల్లు (డోర్ నం. 10-37-22) ఉత్తరం: కె. బంగారాజు, కె. నరసింగరావు (డోర్ నం. 10-37-16), & టి.ఎం. సుశీలాదేవి (డోర్ నం. 10-37-20) గృహాలు కొంత వరకు, 15 అడుగుల రహదారి కొంత వరకు మరియు ఆర్.బి. శ్రీరామ్ & కో. స్థలం<br>దక్షిణం: 40 అడుగుల వెడల్పు రోడ్డు<br>ఫ్లాట్ నం. 403 (నాల్గవ అంతస్తు) సరిహద్దులు:<br>తూర్పు: కామన్ కారిడార్<br>దక్షిణం: ఖాళీ స్థలం మరియు ఫ్లాట్ నం. 402<br>పడమర: ఖాళీ స్థలం<br>ఉత్తరం: ఖాళీ స్థలం | డిమాండ్ నోటీసు తేదీ:<br>07-02-2026<br>డిమాండ్ నోటీసు మొత్తం:<br>రూ. 37,60,248/- (ముప్పై ఏడు లక్షల అరవై వేల రెండు వందల నలభై ఎనిమిది మాత్రమే) 31-01-2026 నాటికి, రుణ ఖాతా నం.<br>SHLHVIZG0000283 |

కాబట్టి రుణగ్రహీతలు ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న విధంగా బకాయిలను వడ్డీ మరియు జరిమానా వడ్డీతో సహా చెల్లించాలని కోరుతున్నాము. అలా చెల్లించని యెడల, దిగువ సంతకం చేసిన వ్యక్తి SARFAESI చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. పైన పేర్కొన్న సెక్యూరిటీలను అమలు చేయడానికి, దయచేసి గమనించండి, ఆ చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, పైన పేర్కొన్న సెక్యూరిటీలను మా అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయకుండా మీరు నిరోధించబడ్డారు.

**స్థలం : శ్రీకాకుళం, పాకయరావుపేట, సూర్యాపేట, నం/- అధీకృత అధికారి - ట్రూహోమ్స్ ఫైనాన్స్ లిమిటెడ్**
**తేది : 26-02-2026 (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)**

# నేటి మనదేశమ్ సంపాదకీయం

## నాలుగేళ్లయినా ముగియని ఉక్రెయిన్ సంక్షోభం

ప్రపంచంలో ఏ యుద్ధాలను తీసుకున్నా నష్టపోతున్నది ప్రజలే. ఆయా దేశాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ప్రపంచ దేశాలను నష్టాల కుంపట్లో పడేస్తున్నాయి. రష్యా,ఉక్రెయిన్ యుద్ధం మొదలై నాలుగేళ్లు దాటింది. ఎందుకు యుద్ధం మొదలు పెట్టారో తెలియడం లేదు. అలాగని ముగింపు కూడా పలకడం లేదు. ఈ రావణ కాష్టం ఇప్పట్లో చల్లారేలా లేదు. అగ్రరాజ్యం తలచుకుంటే అంతే సంగతులని రష్యా నిరూపిస్తే... అమెరికా దానిని నిజం చేసింది. రష్యా బాటలోనే అమెరికా కూడా అడపాదడపా దాడులతో ప్రపంచాన్ని గుప్పిట పెట్టు కోవాలని చూస్తోంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక భౌతిక దాడులతో పాటు, ఆర్థిక దాడులతో ప్రపంచాన్ని బెంబేలెత్తి స్తున్నారు. ఇకపోతే ఒకప్పటి సోవియట్ యూనియన్‌లోని ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ చేష్టల కారణంగా రష్యాతో కయ్యానికి దిగారు. పుతిన్, ఎలన్‌స్కీ ఇద్దరూ బాగానే ఉన్నారు. కానీ ఇరు దేశాల ప్రజలు తీరని సంక్షోభంలో కూరుకు పోయాయరు. వేలాదిమంది మృత్యువాత పడ్డారు. ఫిబ్రవరి 24వ తేదీతో ఉక్రెయిన్ యుద్ధం ఐదెయేట ప్రవేశించింది. దీనికి బాధ్యులైన నాటో కూటమి దేశాలు ఎలా, ఎప్పుడు ముగింపు పలుకుతాయో తెలియటం లేదు. నిజానికి ట్రంప్ కూడా ముగింపు చేసే సాహసం జరగడం లేదు. యుద్ధాలకు నేను ముగింపు పలుకుతున్నానని బీరాలు పలికిన ట్రంప్ ఈ యుద్ధాన్ని కూడా ఆపుతానని చెప్పినా, ఆ పని చేయలేక పోయారు. ఉక్రెయిన్ తాజా సంక్షోభానికి నాలుగేళ్లు నిండినప్పటికీ నిజానికి 2014 నుంచి ఈ అంతర్యుద్ధం కొనసాగుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా ఖండంలో దీర్ఘకాలం సాగిన పోరుగా ఇప్పటికే చరిత్రలో ఉక్రెయిన్ సంక్షోభం నమోదైంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రపంచం మీద ప్రభావం చూపుతున్నది. ఏ దేశం కూడా ఎదుర్కోని తీవ్రమైన ఆంక్షలను రష్యా మీద నాటో కూటమి దేశాలు అమలు చేస్తున్నాయి. రష్యాతో వాణిజ్య లావాదేవీలు నిర్వహించే భారత్ తదితర దేశాల మీద కూడా అపరాధ పన్నుల విధింపు, ఇతర చర్యలు తీసుకుంటామని అమెరికా బెదిరిస్తున్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనకుండా చేసిన ట్రంప్ ఎలా పెత్తనం సాగిస్తున్నాడో గమనించవచ్చు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ పోరులో రెండు దేశాలకు జరిగిన నష్టాల గురించి పరస్పరం అతిశయోక్తులు తప్ప నిజానిజాలు వెల్లడి కావటం లేదు. రెండు వైపులా 20 లక్షల మంది సైనికులు గాయపడటం లేదా మరణించి ఉంటా రన్నది ఒక అంచనా. పన్నెండున్నర లక్షల మంది రష్యన్లు మరణించి నట్లు ఉక్రెయిన్ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే సిఎస్ఐఎస్ అనే సంస్థ 3.25 లక్షల మంది మరణించటంతో సహా పన్నెండు లక్షల మంది రష్యా వైపు బాధితులు ఉన్నట్లు చెబుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏ పోరులోనూ ఇంత నష్టం జరగలేదు. తమకు వ్యతిరేకంగా నాటో విస్తరణ పేరుతో ఉక్రెయిన్‌కు సభ్యత్వ మిచ్చి తమ ముంగిటకు అణ్వాయుధాలను మోహరించాలన్న అమెరికా ఎత్తుగడలను వమ్ము చేస్తూ గతంలో తన ప్రాంతంగా ఉన్న క్రిమియా ద్వీపాన్ని రష్యా ఆ ఏడాది విలీనం చేసుకుంది. ఉక్రెయిన్ పాలకులు అప్పటి నుంచి రష్యన్లు మెజారిటీగా ఉన్న తమ డాన్‌బాస్ ప్రాంతంపై దాడులకు మిలిటరీని దించారు. దానికి వ్యతిరేకంగా ఆ ప్రాంతంలో తలెత్తిన తిరుగుబాటుకు రష్యా మద్దతు ఇచ్చింది. సైనిక చర్య ప్రారంభించి నప్పటి నుంచి నాలుగేళ్ల కాలంలో 26 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మెల్లమెల్లగా కొత్త ప్రాంతాలకు చొచ్చుకుపోతున్నది. ఈ నాలుగేళ్ల యుద్ధ పర్యవసానాలను పరిశీలిస్తే ఇది అంత తేలికగా ముగిసేలా లేదు. పుతిన్ కూడా వదిలేలా లేరు. ఇప్పుడున్న యథాతథ స్థితిలో పోరు ముగించటానికి తాము సిద్ధమేనని, అయితే డాన్‌బాస్ తూర్పు ప్రాంతంలో తమ మిలిటరీ అక్కడే ఉండాలని జెలెన్‌స్కీ పట్టుబడుతున్నాడు. ఉక్రెయిన్ తిరుగుబాటు ప్రాంతాలకు

స్వాతంత్ర్యం ఇవ్వాలని, దాని మిలిటరీ బలం, ఆయుధాలను పరిమితం చేయాలని, మరేదేశ మిలిటరీ ఏ రూపంలోనూ ఉక్రెయిన్ గడ్డ మీద ఉండకూడదని పుతిన్ పునరుద్ఘాటిస్తున్నాడు. అయితే అమెరికా ప్రభావంలో ఉన్న జెలెన్‌స్కీ మాత్రం పాత సోవియట్ బంధాన్ని మరచి వ్యవహరించడమే యుద్ధానికి హేతువుగా గుర్తించాలి. ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా, మిలిటరీ రవాణాకు కీలకమైన రైల్వేలు, రోడ్లు ఈ ప్రాంతంలోనే ఉన్నందున వాటిని వదులుకొనేందుకు పుతిన్ సిద్ధంగా లేదు. ఇకపోతే దాడుల కారణంగా ఉక్రెయిన్ జనాభా 4.2 కోట్ల మందిలో నాలుగో వంతు మంది ఇతర దేశాలకు తరలి పోయినట్లు చెబుతున్నారు. రష్యా ఆధీనంలోని ప్రాంతాలలో 50 లక్షల మంది నివశిస్తున్నారు. క్రిమియాతో సహా 26 శాతం భూ భాగాన్ని ఉక్రెయిన్ కోల్పోయింది. అయితే జెలెన్‌స్కీ దళాలు తిరిగి స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను తీసి వేస్తే ఆ మొత్తం 20 శాతానికి తగ్గినట్లు మరొక అంచనా. గత మూడు సంవత్సరాల్లో పెద్దగా రష్యన్లు ముందుకు పోలేదని మరి కొందరు చెబుతున్నారు. రష్యా సైనిక చర్య ప్రారంభం నుంచి నాలుగేళ్లలో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోయింది. రష్యా ప్రధాన కేంద్రీకరణ మౌలిక సదుపాయాలను నాశనం చేయటం, ఆర్థిక మూలాలను దెబ్బ తీయటంపైనే కొనసాగుతున్నది. విద్యుత్ సరఫరా తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా ఫ్యాక్టరీలను నడిపేందుకు డీజిల్ జనరేటర్లను ఆశ్రయించాల్సిన దుస్థితి. మిలిటరీ చర్య ప్రారంభించిన తొలి రోజుల్లో పుతిన్ యంత్రాంగం వేసిన అంచనాలు దెబ్బతిన్నాయి. నాటో కూటమి దేశాలు ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, ఆర్థిక సాయంతో పాటు రష్యన్ మిలిటరీ కదలికల గురించి కీలకమైన సమాచారాన్ని అందించటంతో తీవ్రమైన ఎదురుదెబ్బలు తగిలాయి. దాంతో వ్యూహం మార్చు కోవాల్సి వచ్చింది. కొన్ని వారాల్లో కీవ్ పతనం అవుతుందన మాస్కో అంచనాలు తప్పాయి. రష్యా కోరిన విధంగా కొంత ప్రాంతాన్ని కోల్పోయి ఒప్పందం చేసుకుంటే సరే లేకపోతే ఉక్రెయిన్ గెలిచే అవకాశాలు లేవని డోనాల్డ్ ట్రంప్ గతేడాది నవంబరులో బహిరంగంగానే చెప్పాడు. గతేడాది ఇరాన్ మీద దాడులు, మరోసారి హెచ్చరికలు, వెనిజులా అధ్యక్షుడిని అపహరించిన డోనాల్డ్ ట్రంప్ రష్యా మీద చర్యకు ఎందుకు వెనకాడుతున్నట్లు అని కొందరు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. రష్యా మీద ఎన్ని ఆంక్షలు విధించినప్పటికీ అవి పనిచేయటం లేదని ట్రంప్‌కు అర్ధమైంది. మొత్తానికి ఈ రావణ కాష్టం చల్లారేలా లేదు. ఇరు దేశాలు కూర్చుంటేనే సయోధ్య కుదరగలదు. అమెరికాలాంటి దేశాలు, నాటో జోక్యం వల్లనే ఇది మరింత ముదిరిందన్న సుస్పష్టం.

## 36 వార్డులో శ్రీ శ్రీ శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్) :36 వార్డు లో=మంతావారి వీధి, సున్నపు వీధిలో లో జరిగిన శ్రీ శ్రీ శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టేజ్ ప్రోగ్రామ్స్ పై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మందా వారి వీధి, సున్నపు వీధిలో జరిగిన జాతర వేడుకలో పాల్గొనే అవకాశం కల్పించిన కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అమ్మవారి జాతర వేడుకలు మరింత ఘనంగా జరగడానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి, కమిటీ పాల్గొన్నారు...

## విశాఖ ఎంపీని ఆహ్వానించిన ఉత్సవకమిటీ



భీమునిపట్నం: ఫిబ్రవరి 25 నేటి మన దేశమ్ : భీమిలి పట్టణ ప్రజల ఆరాధ్యదైవం, గ్రామదేవత శ్రీ నూకాలమ్మ తల్లి ఉత్సవాలు మార్చి నెలలో ఘనంగా జరుపుతున్నామని మీరు విచ్చేసి అమ్మవారిని దర్శించుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులు విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ ని ఆహ్వానించారు.విశాఖ ఎమ్ వి పి లో ఉన్న కార్యాలయంలో బుధవారం ఎంపీ శ్రీభరత్ ని ఉత్సవ కమిటీ సభ్యులు గంటా నూకరాజు, మారోజు సత్యప్రసాద్(గొల్లబాబు), శిల్లా కరుణాకర్ రెడ్డి, గాడు యశ్వంత్, ఉసిరికల బంగార్రాజు (తాతాజీ) లు కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఉత్సవాలకు సంబందించిన పోస్టర్ ను ఎంపీ చేతులమీదుగా విడుదల చేసి ఉత్సవాల గురించి వివరించారు. మార్చి 17 నుండి 20 వ తారీకు వరకు అంగరంగ వైభోగంగా ఉత్సవాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మారోజు సంజీవ్ కుమార్, రాకోతు నర్సింగరావు, ఎచ్చెర్ల హరి, కంచెర్ల కామేష్, రాంబుక్త ప్రభాకర్ నాయుడు, చిన్నిరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా "వాసుపల్లి" వారి పెళ్లి సందడి

- ఒక్కటైనా వాసుపల్లి సాకేత్, శ్రావణిల జంట
- రాజకీయాలకతీతంగా తరలివచ్చిన నేతలు
- జిల్లా కలెక్టర్, కమిషనర్ తో సహా పలువురి ప్రముఖులు హాజరు..
- పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు
- మంచి మనసుతో ఆశీర్వాదం
- ఉత్సాహ వాతావరణంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియం



విశాఖపట్నం, ఫిబ్రవరి 25 నేటి మన దేశమ్ : అతిరథ మహారధులు తరలివచ్చారు.నాయకుల నుంచి కార్యకర్తల వరకు అభిమానుల నుంచి ప్రజలు వరకు తరలివచ్చి తమ అభిమానాన్ని చూపించి,నూతన వధూ వరులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. తమ ప్రియతమ నాయకుడు, పేదల పెన్నిధి, అందరికీ ఆప్తులు, నిస్వార్థ సేవకుడు , విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రెండో కుమారుడు వివాహ రిసెప్షన్ కన్నుల పండువుగా జరిగింది.ఈ పండుగకు వెలంపేట లో గల జీవీఎంసీ ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వేదిక అయింది. మంగళవారం రిసెప్షన్ కాగా బుధవారం ఉదయం 10.11 నిమిషాల ముహూర్తాన ఆ జంట ఒకటయ్యారు.

స్పీకర్ తో సహా రాజకీయాలకు అతీతంగా పలువురు ఎంపీలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు, పలువురు ఉన్నతాధికారులు, అధికారులు వివాహ వేడుకలకు హాజర య్యారు. తదితర పెద్దలతో సహా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తదితర ప్రముఖులు హాజరై దంపతులకు ఆశీర్వచనాలు అందజేశారు. ముందుగా జరిగిన రిసెప్షన్ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పలు రకాల ఉత్తరాది, దక్షిణ వంటకాలతో ఏర్పాటు చేసిన విందు అందరిని కనువిందు చేసింది.వాసుపల్లి గణేష్ కుమార్ స్వయంగా తన కుమారుడి వివాహానికి హాజరు కావాలంటూ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, మీడియా ప్రతినిధులకు, మీడియా సంస్థలకు ఆహ్వానాలు అందజేయడం జరిగింది.ఈ కార్య క్రమానికి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు వివి ఐపీలు, వీఐపీలు, పలు రాజకీయ పార్టీల నాయకులు, వైసిపి శ్రేణులు పాల్గొనడం జరిగింది. వచ్చిన ప్రతి ఒక్కరూ పెద్ద మనసుతో నూతన వధూవరులను మనసారా ఆశీర్వదించడం జరిగింది. దీంతో వేదిక వద్ద పండుగ వాతావరణం నెలకొంది.ఉత్సాహ వాతావరణంలో ఈ కార్యక్రమం ఆద్యంతం జరిగింది.తన కుమారుని రిసెప్షన్, వివాహ వేడుకలకు కు హాజరై మంచి మనసుతో ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

### మచిలీపట్నం పాల కేంద్రాల్లో తనిఖీలు

మచిలీపట్నం, ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్) : రాజమహేంద్రవరంలో ఇటీవల జరిగిన కల్తీ పాల ఘటన నేపథ్యంలో ఏపీలోని వివిధ జిల్లాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల సరఫరా కేంద్రాలు, డైరీలపై తనిఖీలు ముమ్మరం చేశారు. బుధవారం ఉదయం కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని పలు పాల కేంద్రాలపై అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సెంటర్, చిలకలపూడి ప్రాంతంలోని పాల కేంద్రాల్లోని పాలను ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు పరిశీలించారు.

## నేడు యల్లమ్మ అమ్మవారి జాతరోత్సవం



విశాఖపట్నం, ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్) : జగదాంబ జంక్షన్ లోనియల్లమ్మతోటలో వేంచేసియున్న శ్రీ యల్లమ్మ అమ్మ వారి జాతర మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కీర్తి శ్రీనివాస రావు తెలిపారు. బుధవారం తోలేళ్ళ ఉత్సవం సందర్భంగా శ్రీ అమ్మవారిని చదునుపట్టు నుండి ఊరేగింపుగా శ్రీ అమ్మవారి దేవాలయం వద్దకు తీసుకొని వచ్చినట్లు తెలిపారు. శ్రీ అమ్మవారి జాతర మహోత్సవం వైభవంగా జరుపబడుతుందని ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు శ్రీ అమ్మవారి దర్శించు కోనున్నారని పేర్కొన్నారు శ్రీ యల్లమ్మ అమ్మవారు, శ్రీ పోతురాజు స్వామి పుట్టలను భక్తులు దర్శనముల కొరకు రానున్న నేపథ్యంలో అన్నీ ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా మూడుచోట్ల భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన క్యూలైన్ల ఏర్పాటు, షామియానా పెండాల్స్, పెయింటింగ్ వర్క్స్. పూలు విద్యుత్ అలంకరణ ఏర్పాట్లు చేశామన్నారు శ్రీ యల్లమ్మ సేవకులు, శ్రీ యల్లమ్మ యూత్ మరియు భక్తుల సహకారంతో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు.శ్రీ యల్లమ్మ అమ్మవారు, శ్రీ పోతు రాజు స్వామివార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కీర్తి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## మార్చి 14న జాతీయ లోక్ అదాలత్




భీమునిపట్నం ఫిబ్రవరి 25 నేటి మనదేశమ్ : జాతీయ లోక్ అదాలత్ మార్చి 14 న నిర్వహించనున్నట్లు భీమిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ,మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్ పర్సన్ డి.సౌజన్య తెలిపారు. భీమిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో మంగళవారం ఎపిపి, భీమిలి, ఆనందపురం, పద్మనాభం,పి.ఎం పాలెం పోలీస్ అధికారులు, లాయర్లు తో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ న్యాయవాదులు మధ్యవర్తిత్వం ఉప యోగించుకుంటే కేసులు రాజీకి అవకాశం ఉంటుందని అన్నారు.రాజీ మార్గం ద్వారా పెండింగ్ కేసులను పరిష్కరించు కోవచ్చనీ తెలిపారు.

## భారతదేశంలో వ్యక్తిగత ప్రమాద రక్షణను బలోపేతం చేయడానికి 'యాక్సిడెంట్ సూపర్ గార్డ్ ప్లస్'ను తీసుకువచ్చిన టాటా ఏఐజి

- ప్రమాదవశాత్తు మరణం, శాశ్వత పూర్తి వైకల్యం, శాశ్వత పాక్షిక వైకల్యం మరియు ప్రమాదం కారణంగా ఆసుపత్రిలో చేరినప్పుడు ఎదురయ్యే ఖర్చులను ఆసుపత్రిలో చేరడానికి ముందు మరియు తర్వాత సైతం కవర్ చేస్తుంది.
- ఆర్థిక/చట్టపరమైన కౌన్సెలింగ్ & వైకల్య నిర్వహణ వంటి విలువ ఆధారిత సహాయం సైతం లభిస్తుంది.

విశాఖపట్నం ఫిబ్రవరి 25 నేటి మనదేశమ్ : టాటా ఏఐజి జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఈరోజు యాక్సిడెంట్ సూపర్ గార్డ్ ప్లస్‌ను తీసుకువచ్చినట్లు వెల్లడించింది. ఊహాతీత సంఘటనల నుండి సమగ్ర ఆర్థిక రక్షణను అందించడానికి రూపొందించబడిన సౌకర్యవంతమైన వ్యక్తిగత ప్రమాద బీమా పరిష్కారమిది. ఇది బలమైన పాలసీ అవసరాన్ని వెల్లడిస్తుంది. యాక్సిడెంట్ సూపర్ గార్డ్ ప్లస్ అనేది మాడ్యులర్ డిజైన్ ద్వారా ఈ రక్షణ అంతరాన్ని పూరించడానికి రూపొందించబడింది. ఇది కస్టమర్‌లు వారి ఆదాయం, బాధ్యతలు, జీవనశైలి నష్టాలతో కవరేజీని సమలేఖనం చేసుకోవడానికి అనుమతిస్తుంది. ఈ పాలసీ ప్రమాదవశాత్తు మరణం, శాశ్వత పూర్తి వైకల్యం మరియు శాశ్వత పాక్షిక వైకల్యం నుండి ఆర్థిక రక్షణను అందిస్తుంది. అలాగే ప్రమాదాల కారణంగా ఉత్పన్నమయ్యే వైద్యపరంగా అవసరమైన ఇన్-పేషెంట్ ఆసుపత్రి ఖర్చులను తిరిగి చెల్లించడంతో పాటు, ఆసుపత్రిలో చేరడానికి ముందు మరియు తర్వాత నిర్వచించబడిన కవరేజ్ కూడా అందిస్తుంది. ఈ పాలసీ, లోన్ షీల్డ్, ఈఎంఐ రక్షణ మరియు పెంపుడు జంతువుల సంరక్షణ వంటి ఐచ్ఛిక కవర్లను కూడా అందిస్తుంది. ఇది కస్టమర్‌లు తమ కొనసాగుతున్న ఆర్థిక కమిట్మెంట్లను కాపాడుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఇది ఆధారపడిన రీతిలో పిల్లలకు భవిష్యత్తు-కేంద్రీకృత ప్రయోజనాలను కలిగి ఉంటుంది. వీటిలో పిల్లల విద్యకు మద్దతు, అకాడమీ సెషన్‌లు, జీవించి ఉన్న పిల్లల ప్రయోజనాలు , వివాహ ఖర్చుల మద్దతు వంటివి ఉన్నాయి. అదనంగా, ఆర్థిక మరియు చట్టపరమైన కౌన్సెలింగ్, వైకల్య నిర్వహణ వంటి విలువ-ఆధారిత సహాయ సేవలు తక్షణ క్లెయిమ్‌లకు మించి కుటుంబాలకు మద్దతు ఇవ్వడానికి చేర్చబడ్డాయి.ఈ పాలసీ ఐదు సంవత్సరాల వరకు కాల పరిమితి అవకాశాలతో వ్యక్తులు, కుటుంబాలకు అందుబాటులో ఉంది. ఉద్యోగస్తులు అదనపు ప్రీమియం తగ్గింపుకు అర్హులు.ఈ ఆవిష్కరణ గురించి టాటా ఏఐజి జనరల్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్, ఏజెన్సీ హెల్త్ - హెడ్, పంకజ్ శ్రీవాస్తవ మాట్లాడుతూ "ప్రపంచవ్యాప్తంగా అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దేశాల సరసన భారతదేశం తమ ర్యాంక్‌ను కొనసాగిస్తోంది.

ఆ తరహా ప్రమాదాలకు అనుగుణంగా ఆర్థిక సంసిద్ధత కలిగి ఉండటం కీలకం. యాక్సిడెంట్ సూపర్ గార్డ్ ప్లస్‌తో, మేము కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న బాధ్యతలు, ఆదాయ ప్రొఫైల్‌లు, జీవిత-దశ అవసరాలకు అనుగుణంగా సౌకర్యవంతమైన, వ్యాప్తి చేయతగిన వ్యక్తిగత ప్రమాద పరిష్కారాన్ని రూపొందించడంపై దృష్టి సారించాము" అని అన్నారు.

## 60 ఎకరాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న

సాలూరు, ఫిబ్రవరి 25 నేటి మనదేశమ్ : మండలంలో సోమవారం కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన మొక్కజొన్న పంటలను మంగళవారం క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారులు పరిశీలించారు. కొత్తవలస, మరిపల్లి, కందులపదం, కురుకుట్టి, కరాసువలస, మామిడిపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో భారీగా పంట నష్టం జరిగినట్లు గుర్తించారు. ఆయా గ్రామాల్లో సుమారు 45 మంది రైతులకు చెందిన 60 ఎకరాల మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. ఇందులో భాగంగా మగ్రిపల్లికి చెందిన రైతులు జాడ అప్పన్న, హరి మహేష్, గుర్రపువలసకు చెందిన మచ్చ సోమయ్య తదితరుల పొలాలతోపాటు కరాసువలస పంచాయతీ పరిధిలోని దెబ్బతిన్న వ్యవసాయ భూములను పరిశీలించారు.

# తులసి నీటితో..



ప్రతిరోజూ ఓ గుప్పెడు తులసి ఆకులను నీటిలో మరిగించి, గోరువెచ్చగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలుంటాయి.

వర్షాకాలంలో తులసి కషాయం తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

జలుబు, దగ్గు, గొంతునొప్పి, గొంతులో గరగర.. ఇతర సమస్యలు దూరమవుతాయి.

మధుమేహ వ్యాధిగ్రస్తులు తులసి నీరు తాగుతుంటే చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది.

శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉంటుంది. తులసి నీరు కొలెస్ట్రాల్‌కు చెక్ పెడుతుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

తులసి నీటిని క్రమం తప్పకుండా తాగడం ద్వారా, విషపూరిత పదార్థాలు శరీరం నుండి బయటకు వస్తాయి.

తులసి నీటిని తాగడం ద్వారా, జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలు దూరంగా ఉంటాయి. మలబద్ధకం, నీళ్ల విరేచనాల సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. కడుపులో ప్రశాంతంగా ఉంటుంది.

ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో తులసి నీరు తాగితే జ్వరం, ఇతర వైరల్ సంక్రమణను చాలావరకు నివారించవచ్చు.

పొద్దున్నే తులసి నీరు తాగడం వల్ల సీజనల్ ఇన్ఫెక్షన్లకు చెక్ పెట్టవచ్చు.



వర్షాలు పడుతున్నాయి కదా ఇంక మొక్కలకు నీళ్ల పోయనవసరంలేదని కొంతమంది అనుకుంటారు. కానీ వర్షాల్లో కూడా కొన్నిరకాల మొక్కలకు నీళ్ల పోస్తేనే గార్డెన్ పచ్చగా కళకళలాడుతుంది.

# మిణుగురు .. ఎందుకు వెలుగును?



పిల్లలూ, రాత్రి వేళల్లో మెరుస్తూ మిణుగురు పురుగులు కనిపిస్తాయి కదా! మరి అవి ఎందుకు మెరుస్తున్నాయి. వాటికి కారణమేంటో తెలుసుకుందామా!

మిణుగురు పురుగులుఒక రకమైన కీటకాలు. వర్షాకాలం, శీతాకాలాల్లో ఎక్కువగా కన్పిస్తుంటాయి. మిణుగురు పురుగు కాంతి వేడి లేకుండా వెలుగును మాత్రమే ఇస్తుంది. దీనికి కారణం వాటి శరీరంలో జరిగే ఒక రకమైన జీవ రసాయనిక చర్య. పక్షులు, ఇతర జీవుల నుండి తమను తాము రక్షించుకునేందుకు, జత కట్టేందుకు, తమ జాతి జీవులకు సంకేతాలు పంపేందుకు ఇవి కాంతిని విరజిమ్ముతుంటాయి. ఉదాహరణకు : ఒక చోట ఉన్న పురుగు ఒకలా మెరిస్తే వేరే చోట ఉన్న పురుగు మరొకలా మెరుస్తూ మొదటి పురుగుకు సమాధానం ఇస్తుంది.

మిణుగురు పురుగు పొట్ట కింది భాగంలోని కణాల్లో ట్రాన్స్‌ఫెరిన్ అనే ఓ వర్ణద్రవ్యం ఉంటుంది. వెలుగు రావడం అనేది ఆక్సిడేషన్ చర్య వల్లే జరుగుతుంది. టాన్స్‌ఫెరిన్ ఆక్సిజన్‌తో కలిసి ట్రాన్స్‌ఫెరేజ్ అనే ఎంజైమ్ సమక్షంలో చర్య జరుగుతుంది. ఫలితంగా ఆక్సీట్రాన్స్ ఫెరిన్, శక్తి వెలువడుతుంది. ఈ విధంగా వెలువడిన శక్తి వెలుగుగా మారుతుంది. ఈ కాంతి ఆకుపచ్చ, పసుపు పచ్చల మిశ్రమం. అనంతరం ఆక్సీట్రాన్స్‌ఫెరిన్ తిరిగి ట్రాన్స్‌ఫెరిన్‌గా మారుతుంది. దీనివల్ల తిరిగి చర్య జరిగే వీలు ఏర్పడుతుంది. ఈ కాంతి ఒక కొవ్వొత్తి ఇచ్చే వెలుగుతో పోలిస్తే 40వ వంతు కాంతి మాత్రమే!

మూడు మిల్లీమీటర్ల వరకు పెరిగే ఇవి తేమ ప్రదేశాలైన గుహలు, రాళ్లు, చెట్ల ఆకుల అంచుల్లో ముడుచుకుని నివసిస్తూ ఉంటాయి. ఆహారాన్ని సంపాదించుకోడానికి ఒక వినూత్నమైన పద్ధతిని అవలంబిస్తాయి. తమ శరీరాల నుంచి ఒక రకమైన ద్రవాన్ని స్రవిస్తాయి. ఈ ద్రవం సాలెపురుగు దారాల్లాగా మారి పైనుంచి వేలాడతూ ఉంటాయి. తడిగా, అంటుకుపోయే విధంగా దారాలను వదిలాక ఈ మిణుగురు పురుగులు తమ శరీరాలలో నీలం రంగు కాంతులను వెదజల్లుతాయి. ఆ వెలుగుకు ఆకర్షితమైన చిన్న పురుగులు అక్కడికి వచ్చి, ఆ దారాలకు అతుక్కుపోతాయి. మిణుగురులు వాటిని నిదానంగా భక్షిస్తాయి.

# చీమలకు చెక్ పెట్టండిలా



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మాత్రమే కాదుబీ అనేక రకాల సమస్యలు ఇబ్బంది పెడుతూ ఉంటాయి. ఈ కాలంలో చీమలు ఇంట్లో ఎక్కువగా కనిపిస్తూ చికాకు పెడతాయి. ఇంట్లో దొరికే వస్తువులతోనే వాటి బెడదను తప్పించుకోవచ్చు.

ఒక వంతు డిష్ సోప్, రెండు వంతుల నీటితో ద్రావణం తయారుచేసి, సీసాలో పోయండి. ఇంటి మూలలో లేదా గోడపై చీమలు కనిపించిన చోట ఈ ద్రావణాన్ని పిచికారీ చేయండి.

స్ప్రే బాటిల్‌లో సగం నీరు, సగం వైట్ వెనిగర్ ద్రావణాన్ని కలిపి కూడా పిచికారీ చేయవచ్చు.

అలాగే స్ప్రే బాటిల్‌లో వెనిగర్, నిమ్మరసం కలిపిన నీటిని స్ప్రే చేసినా చీమలు పోతాయి.

చీమలు ఎక్కువగా కనిపించిన చోట బోరిక్ యాసిడ్ చల్లితే చీమలు చనిపోతాయి.

ఎండు మిరపకాయలు, దాల్చిన చెక్క , నిమ్మ తొక్కలను గది మూలలో ఒక గిన్నెలో ఉంచితే, చీమల బెడద తగ్గుతుంది.

ఇంటిని తుడిచే నీటిలో కొన్ని చుక్కల నిమ్మరసాన్ని కలిపి శుభ్రపరిస్తే చీమలు తగ్గుతాయి.

దాల్చిన చెక్క పొడిని చల్లినా చీమల బెడద తగ్గుతుంది.

పుదీనా నూనెను పిచికారీ చేసినా ఫలితం ఉంటుంది.

బేబీ పౌడర్‌ని చీమలపై చల్లినా చీమలు రావడం తగ్గుతుంది.

కాఫీ గింజలు లేదా కాఫీ పొడిని చీమలు ఉన్న ప్రదేశంలో చల్లితే చీమలు రావు.

చాక్‌పీస్‌లను మెత్తగా నూరి చీమలు వచ్చే ప్రదేశంలో చల్లినా వాటి బెడద తగ్గుతుంది.

# అమ్మ ఎవరికైనా అమ్మ



ఆకుపచ్చ మర్రి మీద
గుబురాకుల కొమ్మలపై
ఎండు పుల్లలన్నీ తెచ్చి
గూడు కట్టే ఆడ కాకి.

పున్నమి రాకుండగనే
అరడజను గుడ్లు పెట్టి
లెక్కించెను మరునాడు
మరో గుడ్డు పెరిగె నచట.

మతిమరపును తిట్టు
కుంటు
తనలో తను నవ్వుకుంది
గూడును వెచ్చగ చేసి
గుడ్లనేమో పొదిగింది.

ఎర్రని పిల్లల చూసి
సంతసించె తల్లికాకి
దగ్గరకు చేర్చుకుని
ముద్దు పెట్టి
మురిసిపోయే.

ఎచటెచటో తిరిగి కాకి
తెస్తున్నది ఆహారం
ప్రతిపిల్లకు నోటికిచ్చి
చూపుతోంది మమకారం.

ఎదుగుతున్న పిల్లలన్ని
ఎగర నేర్చుకుంటున్నవి
అటూ ఇటూ జారి పడుతు
కాకి గోల చేస్తున్నవి
కావు కావు అనేచోట
కుహూకుహూ మని
వినిపించెను
ఆ కూతను విన్న కాకి
కోయిల అని గమ
నించెను.

గుడ్లను తను పొదగలేక
నా గూటిన విడిచింది
పుట్టిన తన పిల్లను కన
కోయిలమ్మ ఎగురుతోంది.

అది చూచిన కాకమ్మ
ఆ తల్లిని పిలిచింది.
కోయిలకు పిల్ల నిచ్చి
జాగ్రత్తలు చెప్పింది.
అమ్మంటే అంతే మరి
అవనిలోన ఎత్తైనది
ఎవరి పిల్లనైనా సరే
ఒకేలాగ సాకుతుంది!

# ఏపీలో అమెరికా పూల సోయగాలు



**లిసియాంతస్..** ఉత్తర అమెరికా ప్రాంతానికి చెయిదిన ఈ పువ్వులు గులాబీలను పోలి ఉండే కట్ ఫ్లవర్స్. విభిన్న రంగుల్లో ఉండే ఇవి మైదాన, కొండ ప్రాంతాల్లోనే కాదు ఇంటి ఆవరణలో పూలకుండీల్లోనూ పెంచుకునేందుకు అనువైనవి. బొకేలు, అలంకరణకు ఉపయోగించే ఈ పూలకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. వీటిని ఏపీలోనూ సాగు చేసేవిధంగా శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు ఫలించాయి.

దేశంలోని బెంగళూరు పరిసర ప్రాంతాల్లో కొద్దిపాటి విస్తీర్ణంలో లిసియాంతస్ పూల ను సాగు చేస్తున్నారు. వీటి సాగుకు ఆంధ్రప్రదేశ్‌లోనూ అనువైన వాతావరణం ఉన్నట్టు వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రువేత్తలు గుర్తించారు. అల్లూరి జిల్లాలోని చింతపల్లి ఉద్యాన పరిుశోధన కేంద్రంలోని పాలీుహౌస్‌లో 6 రకాల లిసియాంతస్‌పై పరిుశోుధునలు జరిపారు. పింక్, ఆకుపచ్చ, పసుపు, తెలుపు, నీలం, పికోటీ, చాంపేన్ రకాులను ప్రయోగాత్మకంగా సాగు చేశారు. శీతాకాలంలో మైదాన ప్రాంతాల్లోను, కొండ ప్రా ంతాల్లో వేసవి కాలంలోనూ వీటిని సాగు చేయవచ్చని గుర్తించారు. ఇండోర్ డెకరేషన్‌కు ఉపయోగించే ఈ పూలు కనీసం ఐదారు రోజుల పాటు తాజాదనం కోల్పోకుండా ఉంటున్నాయి.

# ఎలాంటి చర్మ సమస్యలు ఉన్నా
## వేపాకులతో చెక్ పెట్టొచ్చు





వేప చెట్టు ఇంటి దగ్గర్లో ఉంటే వేరే సౌందర్యసాధనాలతో పనే ఉండదు. వేపాకులు, బెరడు, వేపనూనె ఔషధాలుగానే కాదు, సౌందర్య సాధనాలుగానూ ఉపయోగపడతాయి. ఎలాంటి చర్మ సమస్యలకైనా వేపతో ఇట్టే చెక్ పెట్టేయవచ్చు.

ముఖంపై మొటిమలు, నల్ల మచ్చలు ఏర్పడుతుంటే వేపాకులతో చక్కని విరుగుడు ఉంది. గుప్పెడు వేపాకులను అరలీటరు నీటిలో వేయాలి. వేపాకులు పూర్తిగా మెత్తగా మారిపోయేంత వరకు ఆ నీటిని మరిగించాలి. కాసేపటికి నీరు ఆకుపచ్చ రంగులోకి మారుతుంది. అప్పుడు వడగట్టి ఆ కషాయాన్ని సీసాలో భద్రపరచుకోవాలి.ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఆ నీటితో కాస్త దూదిని తడిపి ముఖాన్ని రుద్దుకుంటే చాలు. మొటిమలు, మచ్చలు మటుమాయం అవుతాయి.

చర్మం పొడిబారి, తరచు దురదలు పెడుతున్నట్లయితే, పైన చెప్పుకున్నట్లే వేపాకులతో కషాయం చేసి, బకెట్ నీటిలో ఒకకప్పు కషాయాన్ని పోసి ఆ నీటిని స్నానానికి ఉపయోగిస్తే చాలు, కొద్దిరోజుల్లోనే చర్మం ఆరోగ్యకరంగా మారుతుంది.ముఖం తరచు జిడ్డుగా మారుతుంటే, వేపాకుల పొడి, గంధం పొడి, గులాబి రేకుల పొడి సమభాగాలుగా తీసుకుని కలుపుకోవాలి. చెంచాడు పొడిలో మూడు నాలుగు చుక్కల వేపనూనె, కొద్దిగా తేనె, నిమ్మరసం పిండుకుని ముద్దలా కలుపుకోవాలి. దానిని ముఖానికి పట్టించి, అరగంటసేపు ఆరనివ్వాలి. పూర్తిగా ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా చేస్తే ముఖం తాజాగా మారుతుంది.

# జుట్టు ఊడుతోందా ?



చలికాలంలో జుట్టు ఊడే సమస్య చాలామందిలో కనిపిస్తుంది. ఆ సమస్యను అధిగమించడానికి చిన్నచిన్న చిట్కాలు పాటిస్తే చాలు. కొందరు రోజూ తలస్నానం చేస్తూ ఉంటారు. కొన్నాళ్లకు షాంపూల ప్రభావం ఎక్కువవుతుంది. మాడుపై ఉండే సహజ నూనెలు పోయి జుట్టు ఎండుగడ్డిలా మారుతుంది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే తక్కువ గాఢత లేదా పీహెచ్ 5.5 ఉన్న నాణ్యమైన షాంపూతో రెండ్రోజులకోసారి తలస్నానం చేస్తే సరిపోతుంది. కనీసం వారానికి ఒకసారైనా గోరువెచ్చని స్వచ్ఛమైన కొబ్బరినూనెతో తలకు మర్దన చేసుకోవడం తప్పనిసరి. తలస్నానం చేసి వచ్చిన వెంటనే కొందరు జుట్టు దువ్వుకుంటుంటారు. అలా చేయడం వల్ల జుట్టు కుదుళ్లు బలహీనపడే ప్రమాదం ఉంది. పూర్తిగా ఆరిన తర్వాతే దువ్వెనతో నెమ్మదిగా దువ్వుకొని, ఆ తర్వాత జెల్ రాసుకుంటే ఆ ఇబ్బంది కొంతమేరకు తగ్గించిన వాళ్లు అవుతారు.కొందరికి రాత్రి పడుకునే ముందు జుట్టుకు నూనె రాసుకునే అలవాటు ఉంటుంది. మరునాడు తెల్లవారి లేవగానే తలస్నానం చేస్తారు. ఇలా చేయడం వల్ల ముఖం జిడ్డుగా మారుతుంది. జుట్టుకు నూనె రాసుకుని ఆ తర్వాత రెండు గంటలకు తలస్నానం చేయడం మంచిది.కొందరు స్టైల్ కోసం జుట్టు అందంగా కనిపించడం కోసం

మార్కెట్‌లో లభించే జెల్స్ వాడు తుంటారు. వాటిని వాడడం వల్ల అప్పటికప్పుడు జుట్టు అందంగా కనిపించినా జుట్టు రాలడం మొదలవుతుంది.తలస్నానం చేయడం మంచిది. కొందరు స్టైల్ కోసం జుట్టు అందంగా కనిపించడం కోసం మార్కెట్‌లో లభించే జెల్స్ వాడు తుంటారు. వాటిని వాడడం వల్ల అప్పటికప్పుడు జుట్టు అందంగా కనిపించినా జుట్టు రాలడం మొదలవుతుంది.

## క్షణాల్లో ఫేస్‌మాస్క్‌ను రెడీ చేసే మెషీన్..
# కొరియన్లు చేసేది ఇదే



నిజానికి ఫేస్ మాస్క్‌లతో స్కిన్ కేర్ పొందడం మంచి ప్రయత్నమే. కానీ వాటిని సిద్ధం చేసుకోవడమే కష్టం. ఆ కష్టాన్ని సులభతరం చేస్తుంది ఈ లేటెస్ట్ ఫేస్ మాస్క్ డివైస్. ఇంట్లో తయారు చేసుకునే సాధారణ ఫేస్ మాస్క్ వేసుకుంటే.. అప్లై చేసుకునే సమయంలో ఒక చోట ఎక్కువ, ఒక చోట తక్కువవుతుంది. కొన్నిసార్లు సగం ఆరి.. సగం ఆరక ఇబ్బందవుతుంది. గుజ్జుమెత్తగా లేకుంటే ఉండాల్సిన సమయం కంటే ముందే రాలిపోతుంది.ఇలా ఒక్కటని కాదు.. ఫేస్ మాస్క్ విషయంలో అన్నీ సమస్యలే. అదే ఈ మెషిన్‌తో తయారైన మాస్క్‌ని క్లాత్ మాదిరి పట్టుకుని.. ముఖంపై సమాంతరంగా సులభంగా పరచు కోవచ్చు. పైగా ఈ మెషిన్‌ని మనం క్లీన్ చెయ్యాల్సిన పనిలేదు. సెల్ఫ్ క్లీనింగ్ మోడ్ ఆన్ చేస్తే పది సెకన్లలో క్లీన్ అయిపోతుంది. దీనికి చార్జింగ్ పెట్టుకుని.. వైర్‌లెస్‌గా వాడుకోవచ్చు.ఎన్ని నీళ్లు పొయ్యాలి.. ఇన్‌గ్రీడియెంట్స్ ఏ మోతాదులో కలపాలి.. అనే సూచనలను వాయిస్ మోడ్‌లో ఇస్తూంటుంది ఈ మేకర్. అవసరం లేదనుకుంటే వాయిస్ రిమైండర్ ఆపేసుకోవచ్చు. ఇది సరిగ్గా రెండు నిమిషాల్లో మాస్క్‌కి కావాల్సిన పేస్ట్‌ని సిద్ధం చేస్తుంది. ఇందులో కూరగాయలు, పండ్లు, విటమిన్ టాబ్లెట్స్ వంటివి పేస్ట్‌లా చేసుకోవచ్చు. దీని ధర సుమారుగా 6 వేలరూపాయల పైమాటే.

మాస్క్ ప్లేట్స్‌ని బట్టి.. అందులో లిక్విడ్ వేయగానే ఆయా షేప్ మాస్క్‌లు సిద్ధమవుతాయి. కళ్లు, ముక్కు, పెదవులకు ఇబ్బంది లేకుండా రూపొందిన ఫేస్ షేప్‌లో ఉండే ప్లేట్‌తో పాటు.. కళ్ల, ముక్కు, పెదవుల ఆకారంలో ఉండే ప్లేట్స్ కూడా డివైస్‌తో పాటు లభిస్తాయి. ఈ సౌకర్యాలన్నింటిని బట్టి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

# ఆకుకూరలు మంచిదని తినేస్తున్నారా?
## శాస్త్రవేత్తలు స్ట్రాంగ్ వార్నింగ్!



ఆకుకూరలు తినడం మంచిదని తినేస్తుంటారు. కానీ ఇవి ఎలా పండుతున్నాయ్, వాటిలో ఏం ఉంటున్నాయ్ అన్నవి తెలుసుకోకపోతే లేనిపోని అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకున్నట్లే అని హెచ్చరిస్తున్నారు వైద్యులు. బెంగుళూరు వంటి మెట్రోపాలిటన్ నగరాల్లోని దుకాణాల్లో అస్సలు ఆక కూరలు కొనుగోలు చేయొద్దు, తినొద్దని హెచ్చరిస్తున్నారు. ఎందుకని? ఏం జరిగింది...బెంగళూరు వంటి మెట్రోపాలిటన్ నగరాల్లో ఆకుకూరలను మరుగు నీటి వ్యర్థాలతో పండిస్తున్నారు. దీంతో ఆ మొక్కలు మోతాదుకు మించి లోహాన్ని గ్రహిస్తున్నాయిని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. అందులోనూ ఆకుకూరలు కూరగాయాల కంటే ఎక్కువ లోహాన్ని గ్రహిస్తాయి. ఈ మేరకు బెంగళూరులోని ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ పాలసీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన పరిశోధకులు కొన్ని ఆకుకూరలను సేకరించి పరీక్షించగా వాటిలో అధిక మోతాదులో మెటల్ సాంద్రతలు ఉన్నట్లు గుర్తించారు.

వారి పరిశోధన ప్రకారం కూరగాయాల్లో సూచించిన దాని కంటే లోహాలు అధికంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అవి కాస్త హైపర్ అక్యుమ్యులేటర్‌లుగా మారాయని పరిశోధకులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా బచ్చలి, ఆకుకూరల్లో లోహం మోతాదు ఎక్కువుగా ఉన్నట్లు తెలిపారు. అలాగే కొన్ని రకాల కాయగూరల్లో కూడా ఐరన్ కంటెంట్ ఎక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నారు. ఇలా అధిక మోతాదులో మెటల్ కలిగిన కలుషిత ఆకుకూరలు,కాయగూరలు తీసుకోవడం వల్ల క్యాన్సర్, రక్తహీనత, రక్తపోటు, పోషకాహార లోపం వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఆకుకూరల్లో ఉండాల్సిన లోహం 425.5 mg/kg కాగా, వాటిలో 514.05 mg/kg లోహం ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. భారీ లోహాలు మానవ శరీరాన్ని బాగా ప్రభవితం చేస్తాయిని, ఫలితంగా ఈ కింది అనారోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. కాలేయం సంబంధిత సమస్యలు ఊపిరితిత్తుల సమస్యలు మూత్రపిండ పమస్యలు బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ రక్తహీనత ఊపిరి ఆడకపోవడం లేదా ఆస్మా వంటి వ్యాధులు పిల్లలు కౌమారదశలోనే ఊబకాయం రావడం కాలేయ క్యాన్సర్ గుండె జబ్బులు ఎముకల వ్యాధులు పుట్టుకతో వచ్చే వైకల్యాలు తక్కువ జనన బరువుఅందువల్ల దయచేసి సేంద్రీయ ఎరువులతో సురక్షితమైన ప్రదేశంలో పెరిగిన ఆకుకూరలనే తినేందుకు యత్నించండి. కుదరకపోతే ఎట్టిపరిస్థితుల్లో అలా పండిన ఆకుకూరలను అస్సలు తినొద్దని స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తున్నారు శాస్త్రవేత్తలు. ప్రస్తుతం బెంగుళూరులోని ఆకుకూరలన్నింటిలో లోహం సాంద్రత ఎక్కువ ఉందని బెంగుళూరు శాస్త్రవేత్తలు చెబుతున్నారు.


నిజానికి కర్ణాటక ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ కమిషనర్ ప్రకారం అసురక్షితంగా లోహం అధికంగా ఉన్న కూరగాయాలను పండిస్తున్న లేదా విక్రయిస్తున్న వారిని ఆరు నెలల నుంచి ఆరేళ్ల వరకు జైలు శిక్ష తోపాటు లక్ష నుంచి ఐదు లక్షల వరకు జరిమానా పడుతుంది.

# ఈదురుగాలులతో కూడిన వాన

**- నేలకు ఒరిగిన భారీ వృక్షాలు**
**- కొత్తవలస సబ్బవరం మండలాలకు స్తంభించిన రాకపోకలు**



**కొత్తవలస, ఫి్రబవరి 25 నేటిమనదేశమ్ ప్రతినిధి :** శృంగవరపు కోట నియోజకవర్గం కొత్తవలస మండలంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో కురిసిన భారీ వానకు కొన్ని ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకు వరగగా కొత్తవలస మండల కేంద్రంలో జోరు వాన కురిసింది ఉదయము నుంచి అధిక ఉష్ణోగ్రత ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై భారీ వర్షం కొరవడంతో కొంతమేర ప్రజలకు ఉపశమనం



కలుగగా కొత్తవలస నుండి సబ్బవరం వెళ్లే ప్రధాన రహదారిలో దెందేరు గ్రామం వద్ద భారీ వృక్షాలు నేలకు వరగడంతో సుమారు రెండు గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి గ్రామానికి చెందిన యువకులు వెంటనే స్పందించిన స్థానికులు జెసిబి లో కత్తుల సహాయంతో ఒరిగిన చెట్లను హతాఒట్టిన తొలగించి అటుగా ప్రయాణించే ప్రయాణికులకు రాకపోకలు సుగమం చేశారు.



**కొయ్యూరు, ఫి్రబవరి 25 (నేటి మనదేశమ్) :** కొయ్యూరు.. అల్లూరు జిల్లా అధ్యక్షులు, పాడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, పర్యటన,అనివార్య కారణాలవల్ల , షెడ్యూల్లో మార్పు చేసినట్లు, కొయ్యూరు మండల అధ్యక్షుడు బిడిజాన అప్పారావు తెలిపారు. ఈనెల 28న ,యు చీడిపాలెం పంచాయతీ, ఎర్రగొండపాలెం లో పర్యటిస్తారని, మార్చి 1, తేదీన,మటం భీమవరం గ్రామంలో, సచివాలయాన్ని ప్రారంభిస్తారని, తెలిపారు..కావున ఈ కార్యక్రమానికి ఎంపీపీ , వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు, సర్పంచ్ లు,వివిధ అనుబంధ విభాగాల రాష్ట్ర, జిల్లా,మండల నాయకులు, గతంలో నామినేటెడ్ పదవులు స్వీకరించిన వారు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి లీగల్ క్లబ్స్

**ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ**



**మంగళగిరి, ఫి్రబవరి 25 (నేటి మనదేశమ్) :** కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో లీగల్ క్లబ్స్ నిర్వహించి విద్యార్థినుల సమస్యలను నమోదు చేసుకుని, కమ్యూనిటీ మహిళా రక్షణకు విద్యార్థులు వలంటీర్లుగా పనిచేసే విధానాన్ని తీసుకువస్తామని ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ స్పష్టం చేశారు. క్యాంపస్ అంబాసిడర్ల కార్యక్రమ నిర్వహణపై రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో మంగళవారం మహిళా కమిషన్ అడ్వయిజరీ డైరెక్టర్ సూయజ్, ఉన్నత విద్య మండలి చైర్మన్ మధుమూర్తితో కలిసి ఆమె వర్చువల్ సమావేశం నిర్వహించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూలంకషంగా చర్చించారు. శైలజ మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థులు మహిళా కమిషన్ ఆధ్వర్యంలో పరిశోధనలు జరపాలని సూచించారు. పరిశోధనలు చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేస్తామని, ఈ సర్టిఫికెట్లు ఉద్యోగ నియామకాలు, కళాశాలల్లో సీట్లు సంపాదించడానికి రిజర్వేషన్లుగా పనిచేస్తాయని తెలిపారు.

# శ్రీమఠానికి నవరత్న కవచం

**50 కిలోల రజత శేష వాహనాన్ని బహూకరణ**





**మంత్రాలయం, ఫి్రబవరి 25 (నేటి మనదేశమ్) :** కర్నూలు జిల్లా మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి ఓ భక్తుడు 50 కిలోల వెండి శేష వాహనం, సుమారు రూ.కోటిన్నర నవరత్న కవచాన్ని బహూకరించినట్లు పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు, మఠం అధికారులు తెలిపారు. బెంగళూరుకు చెందిన సంపత్ కుమార్ శెట్టి అనే భక్తుడు.. మూలరాములుకు రజత శేష వాహనం, పూర్వ పీఠాధిపతి సుజయీంద్రతీర్థుల బృందావనానికి నవరత్న కవచాన్ని బహూకరించినట్లు వెల్లడించారు. నవరత్న కవచాన్ని సుజయీంద్ర తీర్థుల బృందావనానికి అలంకరించి పీఠాధిపతి హారతులు ఇచ్చారు. రాఘవేంద్ర స్వామి మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి భక్తుడి కుటుంబాన్ని ఆశీర్వదించారు.

## జగన్ కోసం 'ఆత్మాహుతి దళం' అవుతాం

# ధర్మాన కృష్ణదాసు



**ఇబ్రహీంపట్నం, ఫి్రబవరి 25 (నేటి మనదేశమ్) :** టీడీపీ దాడులను తిప్పి కొట్టేందుకు మా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోసం ఆత్మాహుతి దళంలా పని చేస్తామని వైసీపీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాసు అన్నారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ రోడ్డులో టీడీపీ వర్గాల దాడిలో దెబ్బతిన్న మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిని ఆయన మంగళవారం పరిశీలించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అని చెప్పి ఇలాంటి దాడులను ప్రోత్సహించడం దారుణమమన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

**కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి**



**పార్వతీపురం, ఫి్రబవరి 25 (నేటి మనదేశమ్) :** జిల్లాలో మార్చి రెండు నుంచి 13వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏపీ ఓపెన్ స్కూల్‌పరీక్షలకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతికి ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇంటర్ విద్యార్థులకు రెండు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలి పారు. పరీక్షలను మూడుప్లయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షి స్తాయన్నా రు. పదో తరగతి పరీక్షలకు 23 మంది ఇన్విజిలేటర్లను, ఇంటర్ విద్యార్థుల కోసం 15 మంది ఇన్విజి లేటర్లను కేటాయించామన్నారు. పది పరీక్షలకు రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు కలిపి 568 మంది, ఇంటర్ రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు 356 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. పరీ క్షకేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. సమావేశంలో డీఆర్వో హేమలత, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మజీరావు పాల్గొన్నారు.

## ప్రేమ విఫలమై యూట్యూబర్ కోమలి ఆత్మహత్య



**రాయదుర్గం (హైదరాబాద్) : (నేటి మనదేశమ్) :** ప్రేమ విఫలమై యూట్యూబర్ కోమలి (21) ఆత్మహత్యకు పాల్పడింది. బుధవారం రాయ దుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల మేరకు ... విశాఖ పట్టణానికి చెందిన కోమలి.. హైదరాబాద్‌లో బీఎస్సీ చదువుతోంది. మణి కొండలోని చిత్రపురి కాలనీ ఎల్ఐజీలో బంధువుల వద్ద ఉంటోంది. విశాఖపట్నానికే చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, యూట్యూబర్ నిఖిల్ రెడ్డిని ఆమె ప్రేమిస్తోంది. కోమలి నుంచి దూరంగా ఉండేందుకు నిఖిల్ ప్రయత్నిస్తుండటంతో ఆరు నెలల క్రితం ఆమె ఆత్మహత్యకు యత్నించగా.. బంధువులు సర్ది చెప్పారు. ఇటీవల పెళ్లి విషయంలో కోమలి, నిఖిల్‌రెడ్డి గొడవ పడ్డారు. ఈ క్రమంలో సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో కోమలి ఉరివేసుకుంది. ఆమె తల్లి మంగళవారం రాయదుర్గం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పీఏసీఎస్ ఉద్యోగుల ఆందోళన విరమణ

**- డిమాండ్లపై సర్కారు సానుకూల నిర్ణయం - జీతాలు 20 శాతం, గ్రాట్యుటీ 4 లక్షలకు పెంపు**



**అమరావతి, ఫి్రబవరి 25 (నేటి మనదేశమ్) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పీఏసీఎస్) ఉద్యోగులు ఆందోళన విరమించారు. కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న పీఏసీఎస్ ఉద్యోగుల డిమాండ్లపై స్పందించిన ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపింది. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ, సహకారశాఖల మంత్రి అచ్చెన్నాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సహకారశాఖ కమిషనర్ అహ్మద్‌బాబు, ఆప్కాబ్ ఎండీ రామకృష్ణ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. పీఏసీఎస్ ఉద్యోగుల జీతాల 20శాతం పెంపును ఆమోదిస్తూ ఈ సందర్భంగా మంత్రి, అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గ్రాట్యుటీని రూ.2లక్షల నుంచి రూ.4లక్షలకు పెంచాలని, ప్రతి ఉద్యోగికీ రూ.5లక్షల గ్రూప్ ఆరోగ్య బీమా అమలు చేయాలని నిర్ణయించారు. ఉద్యోగుల విస్తృత ప్రయోజనాలపై త్వరలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని మంత్రి అచ్చెన్న ప్రకటించారు. అనంతరం ఉద్యోగ సంఘాల నేతలు విజయవాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అప్రమత్తం



**పెందుర్తి, ఫి్రబవరి 25 (నేటి మనదేశమ్) :** డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువతను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని పెందుర్తి సిఐ సతీష్‌కుమార్ తెలిపారు. డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా డివైఎఫ్ఐ చేపట్టిన జనచైతన్య బైక్ యాత్ర మంగళవారం కాకానినగర్, వినోద్‌నగర్, చాకలివీధి, ప్రియదర్శిని కాలనీ, గోపాలపట్నం, వేపగుంట మీదుగా పెందుర్తి వరకు సాగింది. పెందుర్తిలో పాత పెందుర్తి జిల్లా పరిషత్ హైస్కూల్, జూనియర్ కాలేజీ, పాలిటెక్నికల్ కాలేజీ, రైతు బజారు, కార్మిక నగర్, చైతన్య నగర్, అప్పన్నపాలెంలో ర్యాలీ నిర్వహించారు. పెందుర్తి రైతు బజార్ సెంటర్ వద్ద సిఐ సతీష్‌కుమార్ మాట్లాడుతూ, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జనవిజ్ఞాన వేదిక నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల బారినపడిన యువత, విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్నాయన్నారు. బిడ్డలపై కోటి ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు ఆవేదన మిగులు తుందని పేర్కొన్నారు. ప్రశాంతమైన, ఆహ్లాదకరంగా వుండే ప్రాంతాలు అశాంతికి నిలయాలుగా మారుతున్నా యన్నారు. డ్రగ్స్, గంజాయి వ్యాపార మాఫియా తమ అక్రమార్జన కోసం యువత, విద్యార్థుల జీవితాలను బలితీసు కుంటున్నాయని విమర్శించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యుఎస్ఎన్. రాజు, కె.మహేష్ మాట్లాడుతూ యువత, విద్యార్థుల బంగారు భవిష్యత్‌ను కాపాడా లని, తల్లి దండ్రుల ఆశలు నెరవేరాలని, ప్రశాంత, ఆహ్లాదకర ప్రాంతాల్లో, విద్యాసంస్థల్లో మత ్తుమందులను తరిమికొట్టాలనే ఉద్దేశంతో 'డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు వద్దు. ఆరోగ్యం, జీవితం ముద్దు" అనే లక్ష్యంతో డివైఎఫ్ఐ ఈ 'జన చైతన్య బైక్ యాత్ర' చేపట్టినట్లు తెలిపారు. మత్తు పదార్థాలను వ్యతిరేకించే ప్రతి సంఘమూ, సంస్థా, సమాజాభివృద్ధిని ఆశించేవారంతా ఈ యాత్రను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్, ప్రభుదేవా, ఈశ్వరరావు, నితిన్, రాము, శ్రీను, విశ్వమోహన్ తదితరులు పాల్గొన్నారు. గోపాలపట్నం : డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యాన చేపట్టిన యాత్ర కాకానినగర్, బాజీ జంక్షన్, గోపాలపట్నం మీదుగా సాగింది. కాకానినగర్ వద్ద డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు యుఎస్ఎన్.రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో గంజాయి వినియోగం అధికమైందని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మత్తు పదార్థాల వల్ల రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయని, బెల్ట్ షాపులు వద్ద అనేక అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలిపారు. బెల్టు షాపులను తక్షణమే నియంత్రించాలని కోరారు. విద్యార్థులు పెడదారి పట్టకుండా చూసే బాధ్యత ప్రభుత్వానికి ఉందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

# జనాభా లెక్కల నమోదు పక్కాగా చేయాలి : జెసి




**గుంటూరు, ఫి్రబవరి 25 (నేటి మనదేశమ్) :** జనాభా లెక్కల నమోదు పక్కాగా చేయాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. జనాభా లెక్కల సేకరణ -- 2027 ఇళ్ల జాబితా తయారీ, కుటుంబ జనాభా గణన అంశంపై జిల్లా, మున్సిపల్ కార్పొరేషన్, మండల స్థాయి అధికారుల మూడ్రోజుల రోజుల శిక్షణ కార్యక్రమం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ 2027లో నిర్వహించే జనాభా లెక్కల సేకరణ 16వది కాగా స్వాతంత్ర్యం వచ్చాక 8వది అని, ప్రపంచంలోనే పురాతనమైన జనాభా లెక్కల సేకరణ అని చెప్పారు. జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్(హెచ్ఎల్ఓ), రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ (పిఇ) జరుగుతుందని తెలిపారు. ఈసారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టినట్లు చెప్పారు. గుంటూరు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ మాట్లాడుతూ డేటా సేకరణ కోసం నియమించే ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమర్థవంతమైన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. డేటా సేకరణపై జనాభా లెక్కల విజయవంతం ఆధారపడి ఉంటుందన్నారు. జనాభా లెక్కల కార్యనిర్వహణ అధికారి, జాయింట్ డైరెక్టర్ జి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను డిజిటల్ విధానంలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి, అందుకు అనుగుణంగా మొబైల్ అప్లికేషన్, వెబ్ పోర్టల్‌ను రూపొందించినట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లలో ఎన్యూమరేటర్ ద్వారా ఇంటింటికి వెళ్లి సొంత మొబైల్ ఫోన్‌లను ఉపయోగించి లేదా స్వంత పరికరాన్ని తీసుకువెళ్లి డేటా సేకరణ చేయడం జరుగుతుందన్నారు.

# 9 నుండి ఎయిర్‌ఫోర్స్ ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ




**గుంటూరు, ఫి్రబవరి 25 (నేటి మనదేశమ్) :** ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మహిళ, పురుష అభ్యర్థులకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ మార్చి 9వ తేదీ నుండి ప్రారం భం అవుతుందని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీపై కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సమావేశం జరిగింది. హైదరాబాద్ ఎయిర్ ఫోర్స్ రిక్రూటింగ్ డైరెక్టర్ వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ మాట్లాడుతూ మార్చి 9, 10 తేదీలలో బాలికలకు, 12,13 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ పురుష అభ్యర్థులకు, మార్చి 15,16 తేదీలలో తెలంగాణ పురుష అభ్యర్థులకు ఓపెన్ ర్యాలీ జరుగుతుందన్నారు. గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎంపిక కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. 2005 జూలై 2 నుండి 2009 జనవరి 2వ తేదీ మధ్య జన్మించిన అవివాహిత పురుష, మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. కనీస ఎత్తు 152 సెంటీమీటర్లు, ఇంటర్మీడియట్ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత లేదా 3 ఏళ్ల డిప్లొమా ఇంజినీరింగ్ లేదా 2 సంవత్సరాల ఒకేషనల్ కోర్సు ఉత్తీర్ణత కలిగిన విద్యార్హత ఉండాలన్నారు. మొత్తం మార్కుల్లో 50 శాతం, ఇంగ్లీషులో 50 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలన్నారు.

అభ్యర్థులు ఎలాంటి ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, నేరుగా ర్యాలీ హాజరు కావచ్చని తెలిపారు. ఒరిజినల్ లేదా డిజీలాకర్ ద్వారా ధవపరిచిన విద్యార్హత సర్టిఫికేట్లు, నివాస ధవీకరణ, ఎన్.సి.సి సర్టిఫికెట్ (ఒక వేళ ఉంటే), ఆధార్, ఈ-మెయిల్ ఐడి, మొబైల్ నంబర్, ఇటీవలి తీసుకున్న 10 కాపీలు పాస్‌పోర్ట్ సైజు కలర్ పొటోలు, ప్రతి సర్టిఫికెట్ కు సంబంధించిన 6 జిరాక్స్ కాపీలు తీసుకురావాలని వివరించారు. 1.6 కిలో మీటర్ల పరుగు పోటీ, భౌతిక, శారీరక పరీక్షలు ఉంటాయని,ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రాత పరీక్ష ఉంటుందన్నారు. ఇంగ్లిష్, హిందీ భాషల్లో ప్రశ్నాపత్రం ఉంటుందన్నారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# బాలీవుడ్‌కు పొలిశెట్టి పంచ్

ఇప్పుడు తెలుగులో వంద కోట్ల హీరోగా ఎదిగాడు నవీన్ పొలిశెట్టి. సంక్రాంతికి విడుదలైన తన చివరి చిత్రం అనగనగా ఒక రాజు ఈ ఘనత సాధించింది. ఈ సినిమా అంత పెద్ద విజయం సాధించింది అంటే అందులో నవీన్ క్రెడిటే అత్యధికం. నటుడిగానే కాక రైటర్‌గానూ ఈ సినిమా విజయంలో అతను కీలక పాత్ర పోషించాడు. దీని కంటే ముందు అతడి నుంచి మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి, జాతిరత్నాలు, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ లాంటి సక్సెస్ ఫుల్ సినిమాలు వచ్చాయి. కానీ అంతకంటే ముందు నటుడిగా నిలదొక్కుకోవడానికి అతను చాలా కష్టాలే పడ్డాడు. లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, 1 నేనొక్కడినే సహా పలు చిత్రాల్లో చిన్న చిన్న పాత్రలు చేశాడు. బాలీవుడ్‌కు వెళ్లి అవకాశాల కోసం చాలానే ప్రయత్నించాడు. అక్కడ షార్ట్ ఫిలిమ్స్ ద్వారా పేరు సంపాదించాక చిచ్చోరే సినిమాలో అవకాశం అందుకుని మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. నటుడిగా, మోడల్‌గా బాలీవుడ్‌లో ప్రయత్నాలు చేసేటపుడు తాను ఎదుర్కొన్న విచిత్రమైన అనుభవం గురించి నవీన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడాడు.



బాలీవుడ్లో మేల్ ఆర్టిస్టులకు యాక్టింగ్ టాలెంట్ కంటే కూడా సిక్స్ ప్యాక్ ఉందా లేదా అన్నదే అక్కడ ముఖ్యం కావడం తనకు ఆశ్చర్యం కలిగించినట్లు నవీన్ చెప్పాడు. తాను ముంబయిలో ఆడిషన్స్ కోసం వెళ్లినపుడు సిక్స్ ప్యాక్ చేసుకుని రమ్మని చెప్పినట్లు నవీన్ వెల్లడించాడు. సిక్స్ ప్యాక్ లేనందుకు తనను రిజెక్ట్ చేశారని కూడా అతను చెప్పాడు. ఐతే ఒక అథ్లెట్ పాత్ర చేయాల్సినపుడు సిక్స్ ప్యాక్ చేయమంటే అది అవసరమే కాబట్టి చేయడానికి ఓకే అని.. కానీ పాత్రతో సంబంధం లేకుండా సిక్స్ ప్యాక్ చేయాలనడమేంటో తనకు అర్థం కాలేదని అతనన్నాడు. తనను రిజెక్ట్ చేసింది చిప్స్ అడ్వర్టైజ్మెంట్ మోడల్‌గా అని.. సిక్స్ ప్యాక్ ఉన్నవాడు చిప్స్ ఎందుకు తింటాడో తనకు అంతుబట్టలేదని నవీన్ వ్యాఖ్యానించాడు. బాలీవుడ్‌లో సిక్స్ ప్యాక్స్ పట్ల ఎలాంటి మోజు ఉంటుందో నవీన్ ఈ ఉదాహరణతో బట్టబయలు చేశాడు. సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్ లాంటి హీరోల ప్రభావంతో బాలీవుడ్లో హీరో కావాలంటే సిక్స్ ప్యాక్ ఉండాల్సిందే అన్న ఒక ముద్ర పడిపోవడానికి దీనికి కారణమని చెప్పొచ్చు.

# శర్వానంద్ భోగికి అసలైన ఛాలెంజ్



2026 శర్వానంద్ కు చాలా స్పెషల్ ఇయర్ గా నిలవబోతోంది. సంక్రాంతి పండక్కు విపరీతమైన పోటీ మధ్య 'నారి నారి నడుమ మురారి' విజయం సాధించగా ఏప్రిల్ లో 'బైకర్' రూపంలో సరికొత్త మేకోవర్ తో ప్రేక్షకులను పలకరించబోతున్నాడు. ఈ రెండు చాలని అభిమానులు సంతృప్తి పడతారేమో. నో ఛాన్స్. మూడోది కూడా వస్తోంది. సంపత్ నంది దర్శకత్వంలో రూపొందుతున్న 'భోగి' ఆగస్ట్ 28 విడుదల చేయబోతున్నట్టు టీమ్ అధికారికంగా ప్రకటించింది. మంచి డేట్లకు కాంపిటీషన్ ఎక్కువగా ఉండటంతో ముందస్తు ప్లానింగ్ తో ఆరు నెలల ముందే రిలీజ్ స్లాట్ లాక్ చేసుకుంది. ఇక అసలు విషయమైన రిస్కుకు వద్దాం. ఆగస్ట్ 28 చాలా మంచి డేట్ అయినప్పటికీ దానికి కేవలం వారం రోజుల ముందే ది ప్యారడైజ్ వచ్చి ఉంటుంది. దాని మీద ఉన్న బజ్ తెలిసిందే. ఆయా షేర్ పాట వచ్చాక అంచనాలు రెట్టింపయ్యాయి. ప్యాన్ ఇండియా రేంజ్ లో రూపొందుతున్న ప్యారడైజ్ కనక బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుంటే దాని ప్రభావం ఎంతలేదన్నా సులభంగా రెండు మూడు వారాలు ఉంటుంది. ఆ మేనియాలో జనాలకు ఇతర సినిమాలు అంత ఈజీగా కనెక్ట్ కావు. అయినా అర్ భోగి టీమ్ రిస్క్ కు రెడీ అందంటే కంటెంట్ ఏదో బలంగా ఉన్నట్టే. అరవై దశకం బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ యాక్షన్ డ్రామాలో శర్వానంద్ లుక్ షాకింగ్ గా ఉంది. ఇప్పటిదాకా చేయని ఊర మాస్ అవతారాన్ని శర్వానంద్ భోగిలో చేస్తున్నాడు. పెద్ద ఎత్తున సెట్లు వేశారు. అవుట్ పుట్ ఓ రేంజ్ లో వస్తోందని యూనిట్ టాక్ ఉంది. మరి తక్కువ గ్యాప్ లో ప్యారడైజ్ తో తలపడేందుకు సిద్ధం కావడం ఆసక్తి రేపుతోంది. అయినా ఇప్పుడున్న పరిస్థితుల్లో అనౌన్స్ మెంట్ల తర్వాత కూడా ఎవరు మాట మీద ఉంటారో గ్యారెంటీగా చెప్పలేని సంకటం నెలకొంది. ప్రభాస్ నుంచి అడివి శేష్ దాకా అందరిదీ ఇదే కథ. అలాంటిది చాలా దూరంలో ఉన్న ఆగస్ట్ రిలీజులు ఖచ్చితంగా మాట మీద ఉంటాయా అంటే చెప్పలేం. ఉంటే మాత్రం నాని, శర్వా మధ్య రసవత్తరమైన మాస్ యుద్ధం చూడబోతున్నాం.

# నాని టార్గెట్ స్పష్టంగా ఉంది

నిన్న విడుదలైన ది ప్యారడైజ్ మొదటి పాట ఆయా షేర్ సోషల్ మీడియాని ఊపేస్తోంది. గతంలో ఇలాంటి పాటలు ఎవరూ చేయలేదని కాదు కానీ నాని కెరీర్ లో ఇంత మాస్ టచ్ ఉన్న సాంగ్ అరుదు కావడంతో సినీ ప్రియులు షాకవుతున్నారు. అయితే నాని తన కథల ఎంపికలో అనుసరిస్తున్న విధానం చూస్తుంటే భవిష్యత్తులో ఏ లక్ష్యం వైపు వెళ్తున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు మనం చూస్తున్న న్యాచురల్ స్టార్ ఎంసిఏలో పక్కింటి అబ్బాయి, నిన్ను కోరిలో భగ్న ప్రేమికుడు, మజ్నులో లవర్, పిల్ల జమీందార్ లో కాలేజీ స్టూడెంట్ కాదు. ఎలివేషన్ల ట్రెండ్లో తనను తాను కొత్తగా ఆవిష్కరించుకుంటున్న న్యూ స్టార్. దసరాతో దర్శకుడు శ్రీకాంత్ ఓదెల నానిలో ఈ మార్పుకు శ్రీకారం చుట్టాడు. దాని ఘనవిజయం నానికి కొత్త ఊపు తెచ్చింది. హిట్ 1, హిట్ 2 తానే నిర్మించినా అందులో వేరే హీరోలు నటించారు. కానీ మాస్ మేకోవర్ కోసం అలాంటి రిస్కులు తాను చేయాలని గుర్తించి హిట్ 3లో కత్తి పట్టుకున్నాడు. వర్కౌట్ అయ్యింది. అంతకు ముందు సెన్సిబుల్ సినిమాలు తీసే వివేక్ ఆత్రేయ ఒక వయొలెంట్ లైన్ చెబితే దానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి సరిపోదా శనివారంతో మరో హిట్టు ఖాతాలో వేసుకున్నాడు. ప్యారడైజ్ పాత్ర చాలా రిస్కుతో కూడుకున్నదే అయినా ఇప్పటిదాకా టాలీవుడ్ లో ఎవరూ చేయని రెండు జడల క్యారెక్టర్ కు ఓకే చెప్పాడు. క్రమంగా తన మాస్ బేస్ పెద్ద ఎత్తున బలపర్చుకునే ప్లానింగ్ లో ఉన్న నాని ఇకపై నో స్మూత్, ఎమోషనల్ మూవీస్ అంటున్నాడు. సుజిత్ తో చేస్తున్న బ్లడీ రోమియో కూడా ఫుల్ మసాలా ఉండే గ్యాంగ్ స్టర్ డ్రామా.



యానిమేషన్ టీజర్ తోనే క్లారిటీ వచ్చేసింది. నెక్స్ట్ లైనప్ లో ఎవరు ఉన్నా నానికి చెప్పాల్సింది లార్జర్ దాన్ లైఫ్ సబ్జెక్టులే. కాకపోతే ఏడాదికి మూడు లేదా కనీసం రెండు సినిమాలు రిలీజ్ ఉండేలా చూసుకునే నాని ఇప్పుడు ఒకటే ఇవ్వగలిగే రేంజుకు పెరగడం అభిమానుల్లో సంతోషం, బాధ రెండూ కలిగిస్తోంది. ప్యాన్ ఇండియా స్థాయిలో మార్కెట్ సుస్థిరం చేసుకోవాలనుకున్నప్పుడు స్పీడ్ గా వెళ్ళకూడదు.



# బిజినెస్ న్యూస్



## మరోసారి ట్రంప్ టార్గెట్‌లో భారత్. . ఆ దిగుమతులపై 126 శాతం డ్యూటీ..!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను టార్గెట్ చేశారు. మన దగ్గరి నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే సోలార్ ఉత్పత్తులపై ప్రాథమికంగా 126 శాతం డ్యూటీ విధించారు. ఇండోనేసియాపై ప్రాథమిక సుంకాలను 86 శాతం నుంచి 143 శాతానికి పెంచారు. లావోస్‌పై 81 శాతం డ్యూటీ వేశారు. ఫారెన్ సబ్సిడీల ఆధారంగా రేటును నిర్ధరించినట్లు అమెరికా వాణిజ్య శాఖ వెల్లడించింది. ఈ మూడు దేశాల నుంచి అగ్రరాజ్యానికి దిగుమతి అవుతోన్న సెల్స్, ప్యానెల్స్ వంటి సోలార్ దిగుమతుల విలువ 4.5 బిలియన్ డాలర్లని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తమ సోలార్ ఉత్పత్తులపై ఈ దేశ ప్రభుత్వాలు అసంబద్ధ రీతిలో సబ్సిడీలు ఇస్తున్నాయని ట్రంప్ ప్రభుత్వం వాదిస్తోంది. అమెరికా ఫస్ట్ విధానానికి ట్రంప్ తొలి ప్రాధాన్యం ఇస్తున్నారు. స్థానిక తయారీని ప్రోత్సహించడానికి తాపత్రయపడుతున్నారు. ఈ అధిక డ్యూటీ కారణంగా అమెరికా వినియోగదారులు సోలార్ దిగుమతులపై ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలాఉంటే.. ప్రపంచ దేశాలపై ఇప్పటికే ట్రంప్ ఎడాపెడా విధించిన సుంకాలను అమెరికా సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఇలాంటి సమయంలో ఈ డ్యూటీ విధింపు ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో రూ.590 కోట్ల మోసం.. మాస్టర్‌మైండ్ అతడే..

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో రూ.590కోట్ల మోసం ఘటన బ్యాంకింగ్ రంగంలో సంచలనం సృష్టించింది. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు బయటపడ్డాయి. ఈ కుంభకోణం సూత్రధారి బ్యాంకు మాజీ ఉద్యోగేనని తేలింది. బ్యాంకింగ్ ప్రక్రియను తారుమారు చేసి ప్రభుత్వానికి చెందిన ఈ నిధులను అతడు షెల్ కంపెనీలకు మళ్లించినట్లు వెల్లడైంది. దీంతో ఆ మాస్టర్‌మైండ్ సహా అతడికి సహకరించిన మరో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. హరియాణా లో చండీగఢ్‌లోని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ శాఖలో జరిగిన మోసం కేసులో నలుగురు నిందితులను పోలీసులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేశారు. నిందితులను రిభవ్ రిషి, అభయ్ కుమార్, అభిషేక్ సింగ్లా, స్వాతి సింగ్లాగా గుర్తించారు. వీరిలో ఇద్దరు గతంలో ఐడీఎఫ్‌సీ బ్యాంకులో పనిచేసిన ఉద్యోగులు కాగా.. మరో ఇద్దరు ప్రైవేటు వ్యక్తులని పోలీసులు తెలిపారు. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో మాజీ మేనేజర్ అయిన రిభవ్ రిషి ఈ మోసానికి మాస్టర్‌మైండ్ అని, అతడే ఈ కుట్ర మొత్తాన్ని అమలుచేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రిషి చండీగఢ్‌లోని ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో నిందితులను విచారిస్తున్నట్లు పేర్కొన్నారు.మోసం జరిగిందిలా.. హరియాణా ముఖ్యమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన-2.0 స్కీమ్‌కు సంబంధించిన నిధులను జమ చేసేందుకు ఆ విభాగం అధికారులు 2025 సెప్టెంబరు 26న ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో రెండు ఖాతాలు తెరిచారు. తొలుత ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో రూ.50కోట్లు, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో రూ.25 కోట్లు జమ చేశారు. అయితే, ఆ నిధులను వినియోగించేందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాకపోవడంతో ఈ ఖాతాలను మూసివేయాలని ప్రభుత్వ అధికారులు నిర్ణయించుకున్నారు. ఆ ఖాతాల్లో ఉన్న డబ్బు మొత్తాన్ని వడ్డీతో సహా మరో ఖాతాకు బదిలీ చేయాలంటూ ఈ రెండు బ్యాంకులకు ఈ ఏడాది జనవరి 13న లేఖలు పంపారు. దీంతో జనవరి 16న ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ రూ.25.45 కోట్లను హరియాణా ప్రభుత్వానికి చెందిన మరో అకౌంట్‌కు బదిలీ చేసి తమ ఖాతాను మూసేసింది. అయితే, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ మాత్రం కేవలం రూ.1.27 కోట్లను మాత్రమే ట్రాన్స్‌ఫర్ చేసింది. దీంతో ఖాతాలో ఉన్న రూ.50 కోట్ల నిధులు ఏమయ్యాయని హరియాణా ప్రభుత్వ విభాగం బ్యాంకును ప్రశ్నించింది. దీనికి బ్యాంకు నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో విచారణ కమిటీ వేసింది. ఈ విచారణలో విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. ప్రభుత్వ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి ఆ ఖాతా నుంచి నిధులను




షెల్ కంపెనీలకు చెందిన మరో బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసినట్లు తేలింది. ఈ కుట్రంతా రిభవ్ రిషినే చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా బ్యాంకులో నిర్వహణపరమైన లోపాలు కూడా బయటపడ్డాయి. తప్పుల తడకగా కొన్ని లావాదేవీలను నిర్వహించినట్లు తెలిసింది. దీంతో గుట్టు లాగగా.. ప్రభుత్వ ఖాతాల్లోని మొత్తం రూ.590 కోట్ల నిధులను దారి మళ్లించినట్లు తేలింది. దీనిపై దర్యాప్తు చేపట్టిన అధికారులు.. ఇప్పటికే ఆ సొమ్ము మొత్తాన్ని రికవరీ చేసినట్లు హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ వెల్లడించారు. ఈ మోసం నేపథ్యంలో ప్రభుత్వ ఖాతాలను నిర్వహించకుండా ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌పై నిషేధం విధించినట్లు పేర్కొన్నారు.

## చంద్రశేఖరన్ పునర్నియామకంపై నిర్ణయం వాయిదా

టాటా గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్ ఛైర్మన్‌గా ఎన్.చంద్రశేఖరన్‌ను మూడోసారి పునర్నియమించడంపై నిర్ణయాన్ని బోర్డు వాయిదా వేసినట్లుగా తెలుస్తోంది. మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో 'కొత్త వ్యాపారాల్లో నష్టాలపై భేదాభిప్రాయాలు తలెత్తడమే' ఇందుకు కారణమని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అలాగే చంద్రశేఖరన్ పునర్నియామకానికి టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయల్ టాటా కొన్ని షరతులు పెట్టినట్లు అవి వెల్లడించాయి. టాటా గ్రూపులో కొన్ని కంపెనీలకు నష్టాలు వస్తున్న అంశాన్ని కూడా సమావేశంలో నోయల్ లేవనెత్తారు. అయితే ఏ కొత్త వ్యాపారమైనా, పెట్టుబడులపై ప్రతిఫలాలు రావాలంటే కొంత కాలం వేచిచూడాల్సి ఉంటుందని చంద్రశేఖరన్ పునర్నియామకానికి మద్దతిస్తున్న బోర్డు సభ్యులు పేర్కొన్నట్లు సమాచారం. పునర్నియామక కమిటీకి సారథ్యం వహిస్తున్న అనితా జార్జ్ కూడా చంద్రశేఖరన్ పునర్నియామకానికి అనుకూలంగా మాట్లాడుతూ.. కొత్త ప్రాజెక్టుల్లో నష్టాలు ఊహించినవేనని తెలిపారు. ఒకటి రెండు కంపెనీలు నష్టాల్లో



ఉన్నంత మాత్రాన, గ్రూపు మొత్తం పనితీరుకు దానిని సంకేతంగా చూడలేమని కొందరు బోర్డు సభ్యులు వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఇన్నేళ్లుగా సంస్థ పురోగతిలో ఛైర్మన్ అందించిన సహకారాన్ని తక్కువ చేసి చూడకూడదని వాళ్లు పేర్కొన్నట్లు సమాచారం. కాగా.. చంద్రశేఖరన్ పునర్నియామకం అంశంపై ఓటింగ్ నిర్వహించాలని బోర్డు సభ్యులు ప్రతిపాదించినా, 'దీనికంటే, ఆ నిర్ణయాన్ని వాయిదా వేయడమే ఉత్తమమని' చంద్రశేఖరన్ అన్నట్లు తెలుస్తోంది. నిర్ణయాలు తీసుకోవడంలో టాటా సన్స్, టాటా ట్రస్ట్స్ ఐక్యంగా ఉంటేనే.. టాటా గ్రూపు సమర్థంగా పనిచేయగలదని ఆయన చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. టాటా సన్స్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ ప్రస్తుత పదవీకాలం ముగియడానికి ఇంకా ఏడాది సమయం (2027 ఫిబ్రవరి) ఉంది. 2017 నుంచి ఈ బాధ్యతల్లో ఆయన కొనసాగుతున్నారు. చంద్రశేఖరన్ హయాంలో టాటా గ్రూపునకు చెందిన 15 అతిపెద్ద నమోదిత కంపెనీల ఆదాయాలు, లాభాలు దాదాపు రెట్టింపయ్యాయి.

# చేతులు మారుతున్న ఇనాం భూములు

- రికార్డులను తారుమారు చేశారట్టు రెవెన్యూ యంత్రాంగంపై ఆగ్రహం
- రెవెన్యూ రికార్డుల్లో జిరాయితీ భూములుగా ఎలా నమోదయ అంటూ ప్రశ్న
- కొత్తవలస మండలం చిన్ని పాలెం రైతుల ఆవేదన
- దాదాపు 472 ఎకరాల ప్రభుత్వ భూమి 152 ఎకరాలకు ఎలా మారిపోయింది
- దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని రైతుల డిమాండ్







**కొత్తవలస, ఫిబ్రవరి 25 నేటి మనదేశం ప్రతినిధి :** శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం చిన్ని పాలెం రెవిన్యూ పరిధిలో దాదాపు 1250 ఎకరాలు ఇనాం భూములు టిడి 3040 లో గతంలో ఉండేవి. అయితే ఇందులో దాదాపు 472 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నట్లు గత రికార్డుల్లో ఉండేది. అయితే ప్రస్తుతం ఈ భూములకు రెక్కలు వచ్చాయి. రెవెన్యూ అధికారుల అండదండలతో సత్య కళ్యాణి కన్స్ట్రక్షన్, కొత్తవలస ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ తదితరుల పేరుతో కొంత భూమి జిరాయితీగా మార్పు చేశారని, రికార్డులు టాంపరింగ్ చేశారంటూ రైతులు ఆరోపిస్తున్నారు. అసలు ఇనాం భూములు చిరాయితీ భూములుగా ఎలా మార్చారంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. సర్వే నెంబరు 174 లో రామకృష్ణయ్య చెరువు, శ్రీనివాసపురం నుండి దత్తి దన్నపేట గ్రామాలకు వెళ్లే బాటలు, గడ్డలు

కబ్జాకు గురయ్యాయని ప్రైవేటు వ్యక్తులు అధీనంలోకి వెళ్లిపోయాయని రైతులు ముయ్యి దేవుడు, టి అప్పారావు, సత్యనారాయణ తదితరులు ఆరోపించారు. అలాగే సర్వేనెంబర్ 172 ,145 ,140 సర్వే నెంబర్లలో కాలువలు, గడ్డలుచెక్డాములుమాయమైపోయాయంటూ రెవిన్యూ యంత్రాంగం పై దుమ్మెత్తి పోశారు. ఈ రెవెన్యూలో బ్రాహ్మణ ఇనాం టిడి 3040 లో రైతులు సాగులో ఉన్న భూములు రైతులు ఉండగానే వారికి తెలియకుండా 30 సంవత్సరాలుగా రికార్డులు తామరవుతున్నాయని రైతులు తెలిపారు. రైతులకు పట్టాదారు పాసుబుక్కు సాగుకు కల్పించిన రెవెన్యూ అధికారులు ప్రైవేట్ వ్యక్తులు పేరుట ఎలా పాస్బుక్కులు చేశారు అని గగ్గోలు పెడుతున్నారు. 1948, 1956 ఇనాం ఎబాలిస్ యాక్ట్ ఈ రెవెన్యూలో అమలు కాలేదని, గతంలో పరావస్తు వారి కుటుంబం నుంచి దళారీలు దొంగ జిపి చేయించుకుని, ఈ భూములు అమ్మకాలకు పాల్పడినట్లు రైతులు పేర్కొన్నారు. తదనంతరము జిపి ఆధారంగా ఎస్ఎఫ్ఐ ట్యాంపరింగ్ జరిగినట్లు రైతులు ఆరోపించారు.

ఈ రెవెన్యూలో ఐదు పంచాయతీలు 11 గ్రామాలకు చెందిన దాదాపు 400 కుటుంబాలు

ఈ భూములపై వ్యవసాయం పై ఆధారపడ్డారని, గుమ్మడి కొండ నుంచి వచ్చిన నీరు ప్రధాన చెరువుల్లో నుండి గడ్డల ద్వారా పొలాలకు నీరు అందెదని, ప్రస్తుతం చెరువులు గిడ్డలు ఆక్రమణ కావడంతో వ్యవసాయం కొనుమెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి... సత్య కళ్యాణి కన్స్ట్రక్షన్, అల్ట్రాటెక్ సిమెంట్ కుమ్మక్కై 142/1 సర్వే నెంబర్లు లో గుమ్మడి గడ్డను కప్పి గడ్డ కనుమరుగు చేస్తున్నారని, దీనిపై రెవెన్యూ క్లినిక్ లో ఫిర్యాదు చేసిన ఫలితం లేదని వాపోయారు. రైతులు ఫిర్యాదు మేరకు అరకొరగా సర్వేలు చేస్తూ ప్రభుత్వ భూమి కాపాడటంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.

సర్వే నిర్వహిస్తున్నాం...

చిన్ని పాలెం రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూములు కబ్జా అయ్యాయి అంటూ రైతులు రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నాం అంటూ ఎఫ్ఎసి తహసిల్దార్ సునీత మీడియాకు తెలిపారు. రీ సర్వే జరుగుతున్నందున రోవర్లు అందుబాటులో లేకపోవడంతో కొద్దికొద్దిగా సర్వే పనులు పూర్తి చేస్తున్నాం. ప్రభుత్వ భూమి కబ్జా చేసినట్లు రుజువైతే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చెరువులు గెడలు కనుమరుగైపోతున్నాయి...

చిన్ని పాలెం రెవెన్యూలో ప్రభుత్వ భూముల్లో ఉన్న చెరువులు గడ్డలు కనుమరుగైపోతున్నాయి. దాదాపు 472 ఎకరాల ప్రభుత్వ భూమి ప్రస్తుతం 152 ఎకరాలకు కుదించకపోవడం మిగిలిన భూమి ఏమైంది. దీనిపై ఎవిఎిం తో విచారణ చేయించాలి.

రికార్డులు టాంపరింగ్ చేశారు....

చిన్ని పాలెం పూర్వం నుండి బ్రాహ్మణ ఇనాం 3040 టీడీలో ఉండేది. ఇనాం భూములు ప్రైవేట్ వ్యక్తులు ఎలా కొనుగోలు చేస్తారు. ఈ భూమిని జిరాయితీగా ఎలా మార్చారు సమగ్ర విచారణ చెయ్యాలి.

వ్యవసాయం పోయింది.....

ఈ రెవెన్యూ పరిధిలో ఐదు పంచాయతీలు 11 గ్రామాలు ఉన్నాయి.

గుమ్మడి కొండ నుంచి వచ్చే నీరు గడ్డల ద్వారా చెరువుల్లో చేరేవి. చిక్కుడాములు గడ్డలు చెరువులు కబ్జా చేసేస్తుండడంతో నీరు లేక వ్యవసాయం పోయింది.

అల్ట్రాటెక్ కంపెనీ పెట్టడంతో వాతావరణం పొల్యూషన్ అయ్యే అవకాశం ఉంది.

## మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వెంకటేష్ నటించిన మన శంకర వరప్రసాద్ గారు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఫిబ్రవరి 28న సాయంత్రం 5:30 గంటలకు..

### మీ జీ తెలుగులో, జీ5లోనూ అందుబాటులో!




**విజయనగరం, 25 ఫిబ్రవరి (నేటి మనదేశమ్) :** మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన సంక్రాంతి బ్లాక్బస్టర్ మన శంకర వరప్రసాద్ గారు మళ్లీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనుంది. హిట్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ హై-ఆక్షన్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్టైనర్ థియేట్రికల్ రన్లో భారీ వసూళ్లు సాధించి, విస్తృత ప్రశంసలు అందుకుంది. మన శంకర వరప్రసాద్ గారు గ్రాండ్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఫిబ్రవరి 28, శనివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో.. తప్పక చూడండి!

ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన మన శంకర వరప్రసాద్ గారు ఫిబ్రవరి 11 నుంచి డిజిటల్ ప్లాట్ఫాం జీ5(జుజు5) వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై సాహు గరపాటి, సుష్మితా కొణిదెల సంయుక్తంగా ఈ సినిమాని నిర్మించారు. మెగాస్టార్ చిరంజీవి శంకర వరప్రసాద్ పాత్రలో కనిపించగా, నయనతార, వెంకటేష్ దగ్గుబాటి, కెథరిన్ ట్రెసా, సచిన్ ఖేడేకర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.


భీమ్స్ సెసిరోలియో సంగీతం, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం, తమ్మిరాజు ఎడిటింగ్తో ఈ సినిమా మరింత ఆకర్షణీయంగా మారింది. హృదయస్పర్శక కుటుంబ భావాలు, నవ్వులు పూయించే కామెడీ, థ్రిల్లింగ్ యాక్షన్ సీక్వెన్స్లు, ఆత్మీయ ప్రదర్శనలతో అన్ని వయసుల ప్రేక్షకులకు పూర్తి ఎంటర్టైన్మెంట్ ప్యాకేజీగా నిలిచింది. డిజిటల్ వేదికపై కూడా సెన్సేషన్ సృష్టించిన ఈ చిత్రం జీ5లో సంచలనాత్మకంగా 500 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి ప్రేక్షకాదరణను మరింతగా చాటుకుంది.

మెగా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ మన శంకర వరప్రసాద్ గారు సినిమాని జీ5, జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూసేయండి.

## విరోష్ జంటకు ప్రధాని శుభాకాంక్షలు విషెష్ చెబుతూ మోడీ లేఖ






प्रधान मंत्री
Prime Minister
New Delhi
फाल्गुन 05, शक संवत् 1947
24 February, 2026
Smt. Madhavi & Shri Goverdhan Rao Deverakonda Ji,
It is a pleasure to be invited by you to the wedding of Vijay and Rashmika to be held on 26 February 2026. Heartiest congratulations and greetings to the Deverakonda and Mandanna families on this truly joyous and auspicious occasion.
It marks the beginning of a new, beautiful chapter in the lives of Vijay and Rashmika. With the spirit of '[illegible]', meaning having taken seven steps together, the couple become friends for life.
Neither Vijay, nor Rashmika is new to scripts in their films. But this divinely scripted chapter of their real lives, filled with love and affection, will surely outshine the magic they have created on the silver screen.
May the days, months and years to come be filled with shared dreams and their fulfilment. With thoughtfulness and love, may they share responsibilities, embrace each other's imperfections, learn from each other's strengths and journey through life as true partners.
My blessings and best wishes to the couple and the families on the momentous occasion.
Warm regards,
(Narendra Modi)
Shri Goverdhan Rao Deverakonda

న్యూఢిల్లీ : విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మరికొన్ని గంటల్లో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. వీరి వివాహం ఉదయ్ పూర్ లో జరగనుంది. రష్మిక, విజయ్ వివాహం రాజస్థాన్ లోని ఉదయ్పూర్ లో ఉన్న ఐటీసీ హోటల్లో గ్రాండ్ గా జరగనుంది. వారి వివాహ వేదిక వద్ద మూడు అంచెల భద్రతను మోహరించినట్లు తెలుస్తోంది. స్థానిక పోలీసులు, హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం, అంతర్జాతీయ భద్రతా మధ్య ఈ వేడుక జరగనుంది. వీరి వివాహానికి కొద్దిమంది అతిథులు మాత్రమే హాజరు కానున్నారు. అంబానీకి కుటుంబం విజయ్ దేవరకొండ వివాహానికి హాజరు కానున్నారు. ఇప్పటికే అంబానీ ఫ్యామిలీ ఉదయ్ పూర్ కు చేరుకుంది. అదేవిధంగా విజయ్ దేవరకొండ , రష్మిక వివాహానికి శుభాకాంక్షలు తెలుపుతూ.. ప్రధాని మోడీ లేఖ రాశారు. ఫిబ్రవరి 26 న విజయ్ , రష్మిక వివాహం జరగనుంది. కాబోయే వధూవరులకు మోడి శుభాకాంక్షలు తెలిపారు. సప్తపదితో జీవితాంతం స్నేహంతో వర్థిల్లాలని ఆశీస్సులు అందజేశారు.

అలాగే విజయ్ రష్మిక జీవితం అద్భుతంగా ఉండాలని కోరుకుంటూ.. పరస్పరం గౌరవం, ప్రేమ, బాధ్యతలను పంచుకోవాలని మోడి సూచించారు. కాగా విజయ్, రష్మిక వివాహానికి కేవలం 100 మంది అతిథులను మాత్రమే ఆహ్వానించారు. అతిథులు, సన్నిహితుల కోసం మార్చి 4న హైదరాబాద్ లో రిసెప్షన్ నిర్వహించనున్నారు. అభిమానుల కోరిక మేరకు తమ పెళ్లి వేడుకకు 'విరోష్' అని పేరు పెట్టినట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

## 2019 ఈస్టర్ బాంబు పేలుళ్ల కేసు శ్రీలంక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ అరెస్ట్




కొలంబొ : 2019 ఈస్టర్ బాంబు పేలుళ్ల కేసులో శ్రీలంక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం తెల్లవారుజామున రాజధాని శివారులో రిటైర్డ్ మేజర్ జనరల్ సురేష్ సల్లేను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈస్టర్ ఆదివారం పేలుళ్లకు కుట్ర పన్నడం, సహాయం చేయడం మరియు ప్రోత్సహించిన ందుకు ఆయనను అరెస్ట్ చేశారని అన్నారు. గోటబయ రాజపక్స అధ్యక్షుడైన తర్వాత 2019లో స్టేట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ (ఎస్ఐఎస్) చీఫ్గా సురేష్ పదోన్నతి పొందారని, ఆత్మాహుతి బాంబుదాడులకు సహకారం అందించారని దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. సురేష్ ఇస్లామిక్ బాంబర్లతో సంబంధం కలిగి ఉన్నాడని, దాడికి ముందు వారిని కలిశారని బ్రిటన్ మీడియా 2023లో వెల్లడించింది. ఆ ఏడాది జరిగిన అధ్యక్ష ఎన్నికలను రాజపక్సకు అనుకూలంగా ప్రభావితం చేసేందుకు ఈ దాడిని కొనసాగించేందుకు ఆయన అనుమతించాడని ప్రజావేగు ఒకరు మీడియాకు తెలిపారు. 2019లో ఈస్టర్ పండుగ సమయంలో దేశవ్యాప్తంగా జరిగిన బాంబు పేలుళ్లలో 45మంది విదేశీయులు మరణించగా, 500మందికి పైగా గాయపడిన సంగతి తెలిసిందే.

## మోడీకి ఇజ్రాయిల్ గుజరాత్ లాంటిదే

### సిపిఐ ఎంపి సంతోష్ కుమార్ విమర్శలు

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీకి ఇజ్రాయిల్ రెండో గుజరాత్ లాంటిదని సిపిఐ ఎంపి సంతోష్ కుమార్ విమర్శించారు. ప్రధాని మోడీ రెండురోజులపాటు ఇజ్రాయిల్ పర్యటన కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో గాజాలో మారణహోమం సృష్టించి వేలాది మంది పాలస్తీనియన్ల ప్రాణాలను బలితీస్తున్న ఇజ్రాయిల్ను మోడీ సందర్శించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెతుతున్నాయి.

## నేడు భారత్లో పర్యటించనున్న కెనడా ప్రధాని



టొరంటో: కెనడా ప్రధాని మార్క్ కార్నీ భారత్లో పర్యటించనున్నారు. ఆయన గురువారం ముంబయికి చేరుకుని ప్రధాని నరేంద్ర మోదీ, వ్యాపారవేత్తలతో భేటీ కానున్నారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, దౌత్య సంబంధాల పునరుద్ధరణకు తమ ప్రభుత్వం ఆసక్తిగా ఎదురు చూస్తోందని కెనడా ప్రధానమంత్రి కార్యాలయం మంగళవారం పేర్కొంది. అమెరికా ప్రాధాన్యంగా ఉన్న వాణిజ్య సంబంధాలను వైవిధ్య పరిచే ప్రణాళికలో భాగంగా భారత్, ఆస్ట్రేలియా, జపాన్లలో కార్నీ పర్యటించనున్నట్లు తెలిపింది.

తహవ్వుర్ రాణా పౌరసత్వ రద్దుకు చర్యలు!

కార్నీ భారత పర్యటనకు బయలుదేరటానికి ముందే... ముంబయి ఉగ్రదాడి (2008)లో కీలక పాత్ర పోషించిన నిందితుడు, పాకిస్థాన్లో జన్మించిన కెనడా వాసి తహవ్వుర్ రాణా(64) పౌరసత్వాన్ని రద్దు చేసే దిశగా కెనడా ప్రభుత్వం సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. అయితే ఉగ్రవాద చర్యలకు కాకుండా...దరఖాస్తుల్లో తప్పుడు సమాచారానికి గాను రాణా పౌరసత్వాన్ని రద్దు చేయాలని కెనడా నిర్ణయం తీసుకుందని ఓ నివేదిక తెలిపింది. 2001లో కెనడా పౌరసత్వాన్ని పొందిన రాణా.. అంతకుముందు తన నివాసం వివరాలను వక్రీకరించారని పోలీసుల విచారణలో తేలింది. ఇది అత్యంత తీవ్రమైన నేరమని ఇమిగ్రేషన్ అధికారులు నిర్ధరించి పౌరసత్వ రద్దుకు ఉపక్రమించారు. రాణా ప్రస్తుతం భారత్ కస్టడీలో ఉన్నాడు.

## ఢిల్లీలో గ్యాంగ్స్టర్ల కదలికలు కలకలం బిష్ణోయ్ లీగల్ టీమ్పై కాల్పులు

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో మరోసారి గ్యాంగ్స్టర్ల కదలికలు కలకలం రేపాయి. తీహార్ జైలులో ఉన్న గ్యాంగ్స్టర్ లారెన్స్ బిష్ణోయ్ లీగల్ టీమ్ను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటన ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో చోటుచేసుకుంది. లారెన్స్ బిష్ణోయ్ తరపున కోర్టు కేసులను వాదించే న్యాయవాదుల బృందం వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. బైక్పై వచ్చిన దుండగులు ఒక్కసారిగా లీగల్ టీమ్ వాహనంపై కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ప్రాణాపాయం జరగలేదు. సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సీసీటీవీ (అఅ÷ఎ) ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది గ్యాంగ్ వార్లో భాగమా లేక లాయర్లను భయ¬ ఎట్టడానికి చేసిన ప్రయత్నమా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. కాగా, లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఇప్పటికే అనేక హై-ప్రొఫైల్ హత్యలు, బెదిరింపుల కేసుల్లో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతని లీగల్ టీమ్పై దాడి జరగడం సంచలనంగా మారింది.

## జ్యుడీషియల్ అధికారుల నియామకంపై పిటిషన్ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : బిఎన్ఎస్ఎస్ నిబంధనల కింద దర్యాప్తు అధికారుల నియామకాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ను దాఖలైన పిటిషన్ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. "ఆ పిటిషన్ తప్పుగా భావించబడింది మరియు దానికి ఎటువంటి చట్టపరమైన ఆధారం లేదు" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చి, జస్టిస్ విపుల్ పంచోలిలతో కూడిన ధర్మాసనం విచారణకు నిరాకరించింది. ప్రస్తుతం పనిచేస్తున్న లేదా పదవీ విరమణ చేసిన జ్యుడీషియల్ అధికారులను డైరెక్టర్లుగా, ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్లుగా మరియు ప్రాసిక్యూషన్ అసిస్టెంట్ డైరెక్టర్లుగా నియమించేందుకు బిఎన్ఎస్ఎస్, 2023లోని సెక్షన్ 20 సబ్క్లాజ్ (2)(ఎ) మరియు (2)(బి)లోని నిబంధనలు అనుమతించాయి. ఈ సెక్షన్ల చెల్లుబాటును సవాలు చేస్తూ పిటిషనర్ పి.ఎస్.సుభీష్ తరపున ఎం.ఎస్. సువి దత్ పిటిషన్ దాఖలు చేశారు. దర్యాప్తు యంత్రాంగాన్ని బలో¬ేతం చేయడానికి అమలు చేయబడినట్లు ప్రభుత్వం వాదిస్తున్నప్పటికీ.. ఇవి న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీస్తున్నాయని, న్యాయ మరియు కార్యనిర్వాహక విధులను ఆమోద యోగ్యంగా విలీనం చేస్తుందని పిటిషన్ పేర్కొంది. రాజ్యాంగ ముఖ్య లక్షణమైన అధికారాల విభజన సిద్ధాంతాన్ని ఇది ఉల్లంఘిస్తుందని తెలిపింది.

# "ప్రపంచ వేదికపై విశాఖ ప్రతిభ"

- వాతావరణ మార్పుల ప్రతిఘటనకు 1 మిలియన్ అమెరికన్ డాలర్ల Bloomberg Philanthropies మేయర్ చాలెంజ్ లో గ్లోబల్ గ్రాంట్ గెలుచుకున్న విశాఖ.
- V-PULL జీవీఎంసీకి ఒక మోడల్ గా నిలిచింది. - జివిఎంసి కమిషనరు కేతన్ గార్గ్









**విశాఖపట్నం, ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్) :** గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ ప్రతిష్టాత్మకమైన Bloomberg Philanthropies 2025--2026 మేయర్స్ చాలెంజ్‌లో ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 24 నగరాల్లో ఒకటిగా నిలిచిందని, ఈ విజయంతో విశాఖ నగరానికి 1 మిలియన్ అమెరికన్ డాలర్ల గ్రాంట్‌తో పాటు సాంకేతిక మరియు కార్యాచరణ సహాయం అందనుందని జివిఎంసి కమిషనరు కేతన్ గార్గ్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కమిషనరు వివరిస్తూ.., V-PULL జీవీఎంసీకి ఒక మోడల్ గా నిలిచిందని,విశాఖ నగరం వరదలు, తుఫానులు, తీవ్ర ఉష్ణ తరంగాల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రజలతో కలిసి వినూత్న పరిష్కారాలను ఆవిష్కరించిన ప్రత్యేక పౌర భాగస్వామ్య కార్యక్రమం ద్వారా అంతర్జాతీయ గుర్తింపు పొందిందని, ఈ కార్యక్రమం "విజాగ్--ప్రజాముఖి అర్బన్ లివింగ్ ల్యాబ్ (V-PULL) పరిధిలో అమలవుతూ,

ప్రజాకేంద్రీకృత విధానం, వాతావరణ ప్రతిఘటన సామర్థ్యం మరియు హైపర్-లోకల్ కమ్యూనిటీ భాగస్వామ్యంపై దృష్టి సారిస్తోందని కమిషనరు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 630కు పైగా దరఖాస్తుల మధ్య విశాఖపట్నం ప్రత్యేక ప్రతిభ కనబరిచి ఈ విజయాన్ని సాధించిందని, ప్రారంభ దశలో టాప్-50 ఫైనలిస్టులలో స్థానం సంపాదించిన జీవీఎంసీకి 50,000 అమెరికన్ డాలర్ల సీడ్ ఫండింగ్ మరియు సాంకేతిక సహాయం లభించిందన్నారు. ఆ సహాయంతో స్థానిక స్థాయిలో పైలట్ ప్రాజెక్టును అమలు చేసిందని, పైలట్ దశలో జీవీఎంసీ వార్డు స్థాయి కమ్యూనిటీ సమావేశాలు నిర్వహించి, హైపర్-లోకల్ సెన్సింగ్ వ్యవస్థలు, డేటా ఆధారిత నిర్ణయ సాధనాలను పరీక్షించిందన్నారు. అలాగే ప్రజల భాగస్వామ్యంతో వాతావరణ ప్రతిఘటన, విపత్తు సిద్ధత చర్యలను అమలు చేసి, పౌరులు మరియు మునిసిపల్ విభాగాల మధ్య సమర్థవంతమైన ఫీడ్‌బ్యాక్ వ్యవస్థను నెలకొల్పిందని, నగర పరిపాలనలో ప్రజల భాగస్వామ్యంతో తీసుకున్న వినూత్న చర్యలకు లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు గర్వకారణమని కమిషనరు తెలిపారు. "విశాఖ నగరాన్ని Bloomberg Philanthropies 2025--2026 మేయర్స్ చాలెంజ్ విజేతగా ఎంపిక చేయడం జివిఎంసి కి ఎంతో గౌరవం లభించదన్నారు. ప్రజల భాగస్వామ్యంతో, ప్రాంగణ స్థాయిలో పరీక్షించిన వినూత్న పరిష్కారాలతో నగరాలు మార్పుకు నాయకత్వం వహించగలవనే మా నమ్మకానికి ఇది మరింత బలాన్ని చేకూర్చింది," అని పేర్కొన్నారు. ఈ 1 మిలియన్ అమెరికన్ డాలర్ల గ్రాంట్‌ను బాటమ్-అప్ విధానాన్ని బలోపేతం చేయడానికి, విపత్తు సిద్ధతను మెరుగుపరచడానికి, ఈ కార్యక్రమాలను నగరంలోని మరిన్ని వార్డులకు విస్తరించడానికి వినియోగించనున్నట్లు కమిషనరు తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించడంలో ధైర్యంగా, సృజనాత్మకంగా మరియు ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి స్పందించే నగర పాలక సంస్థలే అత్యంత సమర్థవంతమైనవి. మరిన్ని నగరాలు విజయం సాధించేందుకు మేయర్స్ చాలెంజ్‌ను ప్రారంభించామని Michael R. Bloomberg, Bloomberg Philanthropies స్థాపకుడు, New York City మాజీ మేయర్ పేర్కొన్నారని కమిషనరు తెలిపారు. రాబోయే నెలల్లో జీవీఎంసీ ప్రత్యేక ఇన్నోవేషన్ అమలు బృందాన్ని ఏర్పాటు చేసి, పైలట్ కార్యక్రమాలను మరిన్ని వార్డులకు విస్తరించనుందని, అలాగే విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ రంగంతో భాగస్వామ్యాలను బలోపేతం చేయనుందని, విశాఖపట్నం ఈ గ్లోబల్ వేదికను Rio de Janeiro, Barcelona, Toronto, Cape Town, Budapest, Medelln మరియు దీవశ్రీట్ఝుర్ వంటి ప్రముఖ అంతర్జాతీయ నగరాలతో పంచుకుంటోందని కమిషనరు తెలిపారు.

# జనన, మరణ నమోదులో పలు నియమాలు

## - జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్) :** జనన-మరణాల నమోదు చట్టం 1969 యొక్క సెక్షన్ 30 ద్వారా ప్రదతమైన అధికారాలను వినియోగించి కేంద్ర ప్రభుత్వం అనుమతితో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1999 నాటి ఆంధ్రప్రదేశ్ జనన - మరణాల నమోదు నియమాలను రద్దుచేసి 2025 జనన మరియు మరణాల నమోదు నియమాలు. ఆంధ్రప్రదేశ్ గజిట్ నోటిఫికేషన్ ప్రచురణ ద్వారా తేదీ 17.02.2026 నుండి పలు నియమాలు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జనన, మరణాల నమోదు నిమిత్తం అమల్లోకి వచ్చిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి ,జనన మరణ ప్రిన్సిపల్ రిజిస్టర్ డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రభుత్వం పొందుపరిచిన నియమాలు కానీ ,జరిగిన జననం/ మరణములు, పుట్టిన /మరణించిన తేదీ నుండి 21 రోజులలో ఉచితంగా నమోదు చేస్తారని, ఇంటి వద్ద కానీ, ఆసుపత్రిలో గాని జరిగిన జనన మరణములు పుట్టిన/ మరణించిన తేదీ నుండి 21 రోజుల నుండి 30 రోజుల్లోపు రూ. 25/- ఆలస్య రుసుం చెల్లించి నమోదు చేసుకోవాలని, 30 రోజుల నుండి ఒక సంవత్సరం లోపు రూ. 250/- ఆలస్య రుసుము చెల్లించి నమోదు చేసుకోవచ్చని, ఒక సంవత్సరము తర్వాత రూ. 500/- ఆలస్యం రుసుము చెల్లించి నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. పుట్టిన బిడ్డ జననం నమోదు చేసిన తర్వాత ఒక సంవత్సరంలోపు ఉచితంగా శిశువు పేరును నమోదు చేసుకునే అవకాశం ఉందని,...

ఒక సంవత్సరం నుండి 15 సంవత్సరాలలోపు రూ. 250/- ఆలస్య రుసుము చెల్లించి శిశువు పేరును నమోదు చేసుకోవచ్చన్నారు.జనన మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయుటకు లేదా లభ్యత లేని ధ్రువపత్రాలు (non availability certificate) కొరకు జననం మరణం శోధన చేసేందుకు ఒక సంవత్సరమునకు రూ. 50/- చెల్లించి నాన్ అవైలబిలిటీ సర్టిఫికేట్ పొందవచ్చునని, అదనపు సంవత్సరం శోధన చేయుటకు రూ. 25/- రూపాయలు చెల్లించి non availability certificate పొందవచ్చునని తెలిపారు.

ప్రతి జనన లేదా మరణముకు సంబంధించిన ధ్రువపత్రం పొందుటకు జీవీఎంసీ సౌకర్యం కౌంటర్ లో రూ. 50/- చెల్లించి రసీదు తో పాటు సంబంధిత డాక్యుమెంట్లను కూడా జత పరిచి జనన మరణ ధ్రువీకరణ పత్రం పొందవచ్చునని ప్రధాన వైద్యాధికారి తెలిపారు.



# పర్సనల్ టూర్ కోసం 50 మంది సిబ్బంది బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్ తీరుపై కేంద్రం సీరియస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 :** భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ వివేక్ బంజల్ వివాదంలో చిక్కుకున్నారు. యూపీలోని ప్రయాగ్‌రాజ్ పర్యటనకు వెళ్లేందుకు ఆయన విస్తృత ఏర్పాట్లు చేసుకోవడం, ఇందుకు సంబంధించిన ఆయన చేసిన డిమాండ్లు వైరల్ కావడంతో కేంద్రం సీరియస్ అయింది. ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ వ్యవహారం తమకు దిగ్భ్రాంతి కలిగించిందని, ఇదెంతమాత్రం ఆమోదయోగ్యం కాదని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. అధికారి వివరణ తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం వివేక్ బంజాల్ ఈనెల 25-26 తేదీల్లో ప్రయాగ్‌రాజ్ పర్యటనకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆయన పర్యటనకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ మేనేజర్ స్థాయి కార్యాలయం నుంచి ఆదేశాలు వెళ్లాయి. సుమారు 50 మంది బీఎస్ఎన్ఎల్ సిబ్బందిని కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. సిబ్బందికి 20 పనులు కూడా కేటాయించారు. ప్రయాగ్‌రాజ్‌లో అడుగుపెట్టగానే సంగమంలో స్నానం, పడవపై విహారం, హనుమాన్ మందిరం, అక్షయ్ వాత్, పాటల్పురి ఆలయాల దర్శనం చేయించడం వంటి పనులు సిబ్బంది చూసుకోవాల్సి ఉంటుంది. తువాలు, అండర్ గార్మెంట్స్, చెప్పులు, దువ్వెన, అద్దం, షాంపూ, ఆయిల్ బాటిల్, ఘాట్ వద్ద వినియోగానికి ఒక బెడ్‌షీటు వంటివి అందుబాటులో ఉంచాలి. హోటల్, సర్క్యూట్ హౌస్ వంటి సదుపాయాలు కల్పించాలి.

బంజల్ పర్యటనకు సంబంధించిన ఆదేశాలు ఆన్‌లైన్‌లో వెలుగుచూడటంతో ఈ వ్యవహారం సంచలనమైంది. కేంద్ర వెంటనే చర్యలకు దిగడం, షోకాజ్ నోటీస్ జారీచేయడంలో బంజల్ పర్యటన రద్దయింది. అయితే, అధికారిక పర్యటనలో ఇచ్చే స్థాయీ ఉత్తర్వులనే తాము ఇచ్చినట్టు బీఎస్ఎన్ఎల్ ఇండియా వర్గాలు చెబుతున్నాయి.

బంజల్ 1987 బ్యాచ్ ఇండియన్ టెలికమ్యూనికేషన్ సర్వీస్ అధికారి. ఎలక్ట్రానిక్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్ డిగ్రీ, కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ డిగ్రీ చేసారు. ఎంబీఏ కూడా చదివారు. ఇండియాలో టెలికామ్ నెట్‌వర్క్ నిర్వహణలో 34 ఏళ్ల అనుభవం ఉంది.

# అన్నాడీఎంకేతో సీట్ల పంపకాలపై చర్చలు.. 50 సీట్లు ఆశిస్తున్న బీజేపీ




**చెన్నై, ఫిబ్రవరి 25 :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో అన్నాడీఎంకేతో సీట్ల పంపకాలకు సంబంధించిన చర్చలకు బీజేపీ సమాయత్తమవుతోంది. ఇరు పార్టీల మధ్య గురువారంనాడు చర్చలు జరుగనున్నాయి. ఈ చర్చలకు బీజేపీ నుంచి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ సారథ్యం వహించనుండగా, అన్నాడీఎంకే నుంచి ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె పళని స్వామి, సీనియర్ నేతలు పాల్గొనున్నారు. కాగా, 2024 ఎన్నికల్లో తమ పార్టీ సాధించిన 11 శాతం ఓట్ షేర్ ఆధారంగా బీజేపీ బేరసారాలు జరుపనున్నట్టు తెలుస్తోంది. 50 సీట్లను బీజేపీ ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ఎన్డీయే కూటమిలో బీజేపీతో పాటు టీటీవీ దినకరన్ 'అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం' (ఏఎంఎంకే), మరో రెండు పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన దినకరన్ 2018లో ఏఎంఎంకే పార్టీని స్థాపించారు. ఎన్డీయేలోకి తిరిగి రావడానికి బీజేపీనే కారణమని, ఆ పార్టీతోటే తాను సీట్ల సంప్రదింపులు సాగిస్తానని దినకరన్ స్పష్టం చేశారు. అలాగైతేనే... సీట్ల పంపకాలపై బీజేపీ సీనియర్ నేత ఒకరు మాట్లాడుతూ, బీజేపీకి 35 సీట్లు, ఏఎంఎంకే వంటి ఇతరులకు 15 సీట్లను పార్టీ కేంద్ర నాయకత్వం కోరనుందని చెప్పారు. 2024లో పార్టీ పనితీరు ఆధారంగానే 2026 ఎన్నికల్లో సీట్ల పంపకాలు ఉండాలంటూ అన్నాడీఎంకే నాయకత్వానికి తెలియజేశామని, 2021లో ఇచ్చినట్టుగా 20 సీట్లు ఇస్తామంటే తాము అంగీకరించేది లేదని చెప్పారు. ఏఎంఎంకే 8 నుంచి 10 సీట్లలో పోటీ చేయాలనుకుంటోందని, ఏసీ షణ్ముగం 'న్యూ జస్టిస్ పార్టీ', జాన్ పాండియన్ 'తమిళగ మక్కల్ మున్నేట్ర గళం' చెరో రెండు సీట్లు ఆశిస్తున్నాయని, తక్కిన సీట్లు ఇతర పార్టీలకు బీజేపీ కేటాయిస్తుందని చెప్పారు. కాగా, 30 సీట్లకు తాము తగ్గేది లేదని, ఏఎంఎంకే 8 సీట్లయినా కావాలని గట్టిగా చెబుతోందని, దీంతో ఎన్డీయే బ్లాక్‌కు 40-50 సీట్లు కోరనున్నామని బీజేపీకి చెందిన మరో నేత తెలిపారు. 170 సీట్లలో అన్నాడీఎంకే పోటీ కాగా, అన్నాడీఎంకే సొంతంగా 170 సీట్లలో పోటీ చేసేందుకు పట్టుదలగా ఉంది. బీజేపీకి 25, ఎన్డీయే బ్లాక్‌కు మరో 10 సీట్లు కేటాయించగలమని చెబుతోంది. పీఎంకేకు 17 నుంచి సీట్లు, ఒక రాజ్యసభ సీటు ఇచ్చేందుకు హామీ ఇచ్చింది. బీజేపీకి 50 సీట్లు ఇవ్వడం చాలా కష్టమని, అయితే సంప్రదింపుల్లో ఆమోదయోగ్యమైన పరిష్కారం కుదురుతుందని ఆశిస్తున్నామని అన్నాడీఎంకే సీనియర్ నేత ఒకరు తెలిపారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్-మేలో జరుగనున్నాయి.

# సిఐడి నుంచి సైబరాబాద్‌కు రెండు జాగిలాలు

## 18 కి చేరిన జాగిలాల సంఖ్య





**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్) :** తెలంగాణ రాష్ట్ర సిఐడి నుంచి రెండు పోలీస్ కేనైన్‌లు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు రిపోర్ట్ చేసినట్లు సిఎస్‌డబ్ల్యూ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ హనుమంతరావు తెలిపారు. ఈ రెండు కేనైన్‌లతో కలిపి ప్రస్తుతం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ జాగిలాల మొత్తం సంఖ్య 18కి చేరిందన్నారు. వీటిలో పేలుడు పదార్థాల గుర్తింపుకు 12, మాదకద్రవ్యాల గుర్తింపుకు 2, ట్రాకర్ జాగిలాలు 4 ఉన్నాయని చెప్పారు. సిఐడి నుంచి రిపోర్ట్ చేసిన కేనైన్‌లలో 'రానా' (బెల్జియన్ మాలినోయిస్, 4 ఏళ్లు), 'రాడో' (లాబ్రడార్, 10 ఏళ్లు) ఉన్నాయని వెల్లడించారు. నేరాల ఛేదన, పేలుడు పదార్థాల గుర్తింపు, ట్రాకింగ్ వంటి కీలక విధుల్లో ఈ కేనైన్‌లు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఏడీసీపీ తెలిపారు. బీడీ టీం ఆర్ఐ నాగరాజు సారథ్యంలో, ఆర్ఎస్ఐ వెంకటేష్ సహకారంతో ఈ కేనైన్‌ల సేవలు మరింత సమర్థంగా వినియోగంలోకి వస్తాయని పేర్కొన్నారు. పోలీస్ కేనైన్‌లను విధుల ప్రకారం విభజించారని తెలిపారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేనైన్‌లు ప్రముఖుల కార్యక్రమాలు, ప్రజా ప్రతినిధుల సమావేశాలు, యాంటీ సబోటాజ్ చెకింగ్, బెదిరింపు కాల్స్ వంటి సందర్భాల్లో ఉపయోగపడుతున్నాయని వివరించారు. ట్రాకర్ కేనైన్‌లు నిందితులను గుర్తించడం, మిస్సింగ్ వ్యక్తులు లేదా వస్తువులను వెతకడం, సాక్ష్యాలు కనుగొనడంలో దర్యాప్తుకు సహాయపడుతున్నాయన్నారు. నార్కోటిక్ కేనైన్‌లు గంజాయి, కొకైన్, మెతాంఫెటమైన్, ఓపియం, ఎండీఎంఏ, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలను గుర్తించడంలో కీలకంగా పని చేస్తున్నాయన్నారు. సైబరాబాద్ పోలీస్ కే9 స్క్వాడ్ విభాగం జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటుతోందని తెలిపారు. నార్కోటిక్ కేటగిరీకి చెందిన కేనైన్ 'తేజ' 2024-25లో రాంచీలో జరిగిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో కాంస్య పతకం సాధించడంతో పాటు, హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో కూడా కాంస్య పతకం గెలుచుకుందన్నారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేటగిరీకి చెందిన కేనైన్ 'రీనా' తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2024లో హైదరాబాద్‌లో, అలాగే 2025లో వరంగల్‌లో జరిగిన పోటీల్లో కాంస్య పతకాలు సాధించిందని పేర్కొన్నారు. బ్రీడ్‌ల వారీగా లాబ్రడార్ బ్రీడ్‌కు చెందిన కేనైన్‌లు ఎక్కువగా ఉండగా, డోబర్‌మాన్, బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్‌ల కేనైన్‌లు కూడా సేవలందిస్తున్నాయి. లాబ్రడార్ బ్రీడ్ కెనడా మూలాలు కలిగి బ్రిటన్‌లో అభివృద్ధి చెందినదిగా, డోబర్‌మాన్ జర్మనీకి చెందినదిగా, బెల్జియన్ మాలినోయిస్ బెల్జియంకు చెందిన ప్రత్యేక శిక్షణ బ్రీడ్ అని తెలిపారు.

# ఇంటర్ పరీక్షలకు సైబరాబాద్ పోలీసుల పటిష్ట బందోబస్తు

## ప్రత్యేక పోలీస్ బృందాలతో విద్యార్థులకు సహకారం

**హైదరాబాద్, ఫిబ్రవరి25 (నేటి మనదేశమ్) :** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పరీక్షల నిర్వహణకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమైన సాయం అందిస్తున్నారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 11 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రతి కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని నియమించి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు లేదా తప్పుడు అడ్రస్‌తో వేరే కేంద్రానికి చేరుకున్న వారిని వెంటనే గుర్తించి, పోలీస్ వాహనాల ద్వారా సంబంధిత పరీక్షా కేంద్రాలకు చేర్చారు. ఇప్పటివరకు దాదాపు నలుగురు విద్యార్థులను సైబరాబాద్ పోలీసులు సరైన పరీక్షా కేంద్రాలకు చేర్చారు. పరీక్షల బందోబస్తును పరిశీలించేందుకు కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డి కేంద్రాలను సందర్శించారు.

# హైకోర్టులో ఐపీఎస్ సునీల్ నాయక్ ముందస్తు బెయిల్ పిటిషన్



**అమరావతి, ఫిబ్రవరి 25 (నేటి మనదేశమ్) :**ఏపీ హైకోర్టులో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ బుధవారం)ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు కస్టోడియల్ టార్చర్ కేసులో గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో సునీల్ నాయక్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే.రఘురామ అరెస్ట్ సమయంలో ఏపీ సీఐడీ ఎస్పీగా ఆయన ఉన్నారు. రెండు రోజుల క్రితం సునీల్ నాయక్‌ను అరెస్ట్ చేసేందుకు ఎస్పీ దామోదర్ బిహార్ వెళ్లారు. ఈ క్రమంలోనే ట్రాన్సిట్ వారెంట్ ఇచ్చేందుకు నిరాకరించింది బిహార్ కోర్టు. దీంతో ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు సునీల్ నాయక్. ముందస్తు బెయిల్ పిటిషన్ రేపు(గురువారం) విచారణకు వచ్చే అవకాశం ఉంది.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com